



నేత్రపర్వంగా..

ఘనంగా స్వామి వారి తెప్పోత్సవం

7


సత్యదేవుడి నౌకావిహారం

చుట్టూ ఎత్తైన కొండలు.. మధ్యలో పంపా సరోవరం.. నీటి అలలపై.. వేలమంది భక్తుల నడుమ వీక్షిస్తుండగా హంస వాహనం మీద సత్యదేవుడు, దేవేరి అనంతలక్ష్మి అమ్మవార్లతో తెప్పోత్సవం.. బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా సాగింది. పంపాలో ముమ్మారు విహరించగా ప్రకృతి పరవశించి పులకించింది. రంగు రంగుల విద్యుద్దీప అలంకరణలు, కళ్లు మిరుమిట్లు గొలిపే బాణాసంచాకాల్పుల నడుమ ఆహ్లాదభరిత వాతావరణంలో జరిగిన ఈ కమనీయ వేడుక అత్యంత వైభవంగా జరిగింది.

అంగరంగ వైభవంగా..

లక్ష్మీనరసింహుడి తెప్పోత్సవం


కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి తెప్పోత్సవం


అన్నవరం పంపా నదిలో హంసవాహనంపై విహరిస్తున్న సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్లు


పంపా తీరంలో బాణాసంచా వెలుగులు


రుద్రాక్ష మండపంలో స్వామి, అమ్మవార్లు


పూజలను తిలకిస్తున్న ఈవో రామచంద్రమోహన్, చైర్మన్ రోహిత్

భళా.. బాల

వారంతా బాలలు.. చిరుప్రాయంలో ఏదో సరదాగా ఆటాపాటా.. అని గడిపేయడం కాకుండా, మాలో అసమాన ప్రతిభ ఉందని.. మేమంటే మేమే అని నిరూపిస్తూ.. వివిధ క్రీడా పోటీల్లో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిల్లో ప్రతిభ కనబరుస్తున్నారు. బంగారు పతకాలు సైతం సాధిస్తూ.. 'భళా.. బాల' అనిపించుకుంటున్నారు. ఇలా ప్రత్యేకతకు నిదర్శనంగా నిలుస్తున్న చిన్నారుల గురించి నవంబరు 14న బాలల దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా..

6వ పేజీలో..

ఇంటింటా ఆరోగ్య సర్వే



- నేటి నుంచి ఎన్‌సీడీ 3.0
- బాధితుల గుర్తింపునకు చర్యలు
- తొలిసారిగా క్యాన్సర్ స్ర్కీనింగ్ పరీక్షలు

పెద్దాపురం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మారుతున్న జీవన శైలి, ఆహార అలవాట్ల వల్ల చాలామంది ప్రజలు నిత్యం రోగాల బారిన పడుతున్నారు. ఆరోగ్యం పట్ల సరైన అవగాహన లేక అనారోగ్య సమస్యలను గుర్తించలేకపోతున్నారు. వ్యాధి ముదిరిన తర్వాత ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం గతంలో టీబీ, కుష్టు వ్యాధుల గుర్తింపునకు మాత్రమే ఇంటింటా సర్వేను చేపట్టేది. ప్రస్తుతం క్యాన్సర్, బ్రెయిన్ స్ట్రోక్, గుండె జబ్బులు, బీపీ, మధుమేహం బాధితుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. వాటిని గుర్తించేలోపే ప్రాణాల మీదకు తెస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రజలు ఆరోగ్య స్థితి ఎలా ఉందో తెలుసుకోవడానికి కూటమి ప్రభుత్వం నాన్ కమ్యూనికబుల్ డీసీజెస్ (ఎన్‌సీడీ) 3.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా ఈనెల 14 నుంచి ఇంటింటా సర్వే చేపట్టనున్నారు.

తొలిసారిగా క్యాన్సర్ స్ర్కీనింగ్..

చాలామంది మహిళలు క్యాన్సర్ బారిన పడుతున్న నేపథ్యంలో 3.0 ఎన్‌సీడీ కార్యక్రమంలో భాగంగా తొలిసారి క్యాన్సర్ స్ర్కీనింగ్ పరీక్షలు చేయనున్నారు. 30 ఏళ్ల దాటిన మహిళలకు క్యాన్సర్ లక్షణాలు ఉన్నాయో లేవో తెలుసుకోనున్నారు. నోటి, గర్భాశయ ముఖద్వారం, రొమ్ము క్యాన్సర్లను గుర్తించి వారి లక్షణాలను మెడికల్ ఆఫీసర్లకు తెలియచేస్తారు. వారు వైద్య నిపుణుల పర్యవేక్షణలో వ్యాధి నిర్ధారణ చేసి చికిత్స అందించనున్నారు. క్యాన్సర్‌తో పాటు బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ వంటి పరీక్షలు కూడా ఇంటిదగ్గరే చేయనున్నారు.

18 ఏళ్లు నిండిన వారికి..

సంక్రమిత, అసంక్రమిత (ఎన్‌సీడీ) వ్యాధుల సర్వే 3.0 ద్వారా 18 ఏళ్ల నిండిన ప్రతీ ఒక్కరి ఆరోగ్య పరిస్థితిపై సర్వే చేసి అంచనా వేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇందుకోసం ఇప్పటికే వైద్యాధికారులు మూడు రోజుల పాటు ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, మెడికల్ ఆఫీసర్స్ ఆశావర్కర్లకు శిక్షణ ఇచ్చారు. వారు ఈనెల 14 నుంచి ఇంటింటా సర్వే చేపట్టనున్నారు. గ్రామాల్లో రోజుకు 15 నుంచి 20 ఇళ్ల వరకూ సర్వే చేయనున్నారు.

సిబ్బందికి పరికరాలు

ఇంటింటా సర్వే చేయడానికి వైద్య సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. బీపీ పరీక్ష పరికరం, మధుమేహ వ్యాధిని గుర్తించడానికి గ్లూకోమీటర్, రక్తహీనతను గుర్తించేందుకు హిమోగ్లోబిన్ మీటర్‌తో పాటు గర్భాశయ ముఖ ద్వారా పరీక్షలు చేయడానికి గైనిక్ పరికరాలు కూడా వారికి అందచేశారు. సర్వే ఆరు నెలల పైగా కొనసాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

సర్వే పకడ్బందీగా చేస్తాం

గతంలో ఎన్‌సీడీ 2.0 పేరుతో ఇంటింటా సర్వే చేపట్టాం. ప్రస్తుతం తొలిసారి క్యాన్సర్ వ్యాధిపై కూడా సర్వే చేస్తున్నాం. క్యాన్సర్ లక్షణాలను గుర్తించడానికి మూడు రోజులపాటు సిబ్బందికి శిక్షణ ఇస్తాం. రోగుల వ్యాధులను గుర్తించడంతో పాటు అవగాహన కల్పిస్తున్నాం. సర్వే పకడ్బందీగా చేసి రోగులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటాం.

-డాక్టర్ ఇంజేటి ప్రభాకర్, పీవో, ఎన్‌సీడీ, కాకినాడ

వలస కూలీలకు రేషన్ కార్డులు

- వీఆర్వోల ద్వారా దరఖాస్తు చేసుకోవాలి
- వచ్చేనెల మొదటివారం నుంచి రేషన్‌కార్డుల్లో చేర్పులు, ఆధార్ అనుసంధానం
- జనవరి నెలలో కొత్తవారికి రేషన్‌కార్డులు
- సన్నద్ధమవుతున్న అధికార యంత్రాంగం

కలెక్టరేట్ (కాకినాడ), నవంబరు 13(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉపాధి నిమిత్తం ఉన్న వలస కూలీలకు కొత్త రేషన్ కార్డులు వచ్చాయి. ఇతర ప్రాంతాల నుంచి ఉపాధి కోసం వచ్చిన కూలీలకు కార్డులు జారీ కానున్నాయి. కాకినాడ జిల్లాలో 700 మంది వలస కూలీలు ఉన్నట్టు ప్రభుత్వం పంపిన గణాంకాల్లో ఉన్నాయి. వీరు ఏఏ ప్రాంతాల్లో ఉన్నారో గుర్తించి రేషన్‌కార్డులు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దీంతో అధికారులు గుర్తించే ప్రక్రియ ప్రారంభించారు. గత మూడు రోజులుగా సర్వేచేసి 25 మంది వలస కూలీలు తెలుపు రేషన్ కార్డులకు అర్హులుగా ఉన్నారని గుర్తించారు. వారి వివరాలను ఆయా మండలాల తహసీల్దార్ లాగిన్‌లో తెలుపు రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేశారు. దీనిలో 96 మంది వలస కూలీలకు రేషన్ కార్డులు ఉన్నట్లు గుర్తించారు. 165 మంది ఆచూకీ తెలియలేదని పేర్కొన్నారు. 219 మందికి అర్హత లేనట్లు గుర్తించారు. ఆరు అంచెల విధానంలో 17 మంది దరఖాస్తులను పరిశీలించి తిరస్కరించారు. మరో 24 మందికి కార్డులు జారీ చేయాల్సిన అవసరం లేదని నివేదికలో పేర్కొన్నారు. అయితే వలస కూలీలు, వలస కార్మికులు అర్హత కల్గిన వారు ఉంటే గ్రామ వీఆర్వోల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు..

చేర్పులు, మార్పులు

వచ్చే నెల మొదటి వారం నుంచి రేషన్ కార్డుల్లో చేర్పులు, మార్పులు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు జిల్లా అధికారుల నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు తొలగింపు, కొత్తవారిని నమోదు చేయడం చేస్తారు. రేషన్ కార్డులకు ఆధార్ అనుసంధానం చేస్తారు. రేషన్ కార్డుల్లో చిరునామాలు మార్పు వస్తారు. జిల్లాలో అన్ని మండలాల్లో ఈప్రక్రియ జరుగుతుంది.

జనవరిలో కొత్త రేషన్‌కార్డులు

వచ్చే ఏడాది జనవరి నెలలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసే ప్రక్రియ ఆరంభం కానుంది. ఈ మేరకు రాష్ట్ర అధికారులు నుంచి జిల్లా అధికారులకు మౌఖికంగా ఆదేశాలు వచ్చినట్లు సమాచారం. కాకినాడ జిల్లాలో 6,54,592 తెలుపు రేషన్‌కార్డులు ఉండగా దీనిలో ఏఏవై కార్డులు 23786 ఉన్నాయి. పీహెచ్‌హెచ్ కార్డులు 6,31,406 ఉన్నాయి. దీనిలో గండేపల్లి మండలం 18698, కిర్లంపూడి 24333, యు.కొత్తపల్లి 27843, పెదపూడి 23786, తాళ్లరేవు 27642, కరప 26134, శంఖవరం 17968, సామర్లకోట 44561, ప్రత్తిపాడు 26708, కాజులూరు 23112, తొండంగి 29221, తుని 41360, కాకినాడ అర్బన్ 80503, కోటనందూరు 16000, ఏలేశ్వరం 24426, పెద్దాపురం 40045, కాకినాడ రూరల్ 50966, పిఠాపురం 40752, జగ్గంపేట 27501, గొల్లప్రోలు 25526, రౌతులపూడి మండలంలో 17507 కార్డులు ఉన్నాయి. కొత్త రేషన్‌కార్డుల మంజూరుతో ఈ సంఖ్య పెరగనుంది.

క్షేత్రస్థాయిలో పరిశీలన

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఐదు నెలల కాలంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు కొత్త రేషన్‌కార్డుల కోసం కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు వచ్చాయి. జిల్లావ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను ఆయా మండలాల పరిధిలో అర్హతపై క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. ప్రభుత్వం అధికారిక ఆదేశాలు వచ్చిన తర్వాత అర్హత ఉన్నట్లు గుర్తించిన వారికి కొత్త రేషన్‌కార్డులు ఇవ్వనున్నారు.

గోదావరి తూర్పు డెల్టాకు రబీకి సాగునీరు

తీర్మానించిన తాగునీటి సలహా మండలి

కలెక్టరేట్(కాకినాడ), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలో గోదావరి తూర్పు డెల్టా, పిఠాపురం బ్రాంచి కెనాల్, ఏలేరు రిజర్వాయర్ వ్యవస్థల కింద 2024-2025 రబీ సీజనులో ఫసలీ 1434 పంటలకు పూర్తి ఆయకట్టుకు సాగునీరు సరఫరా చేసేందుకు జిల్లా సాగునీటి సలహా మండలి తీర్మానించింది. కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాస్ మాట్లాడుతూ గోదావరి, ఏలేరు ఇరిగేషన్ వ్యవస్థలలో ప్రస్తుతం ఉన్ననీటి నిల్వ పరిణామాలను వివరించారు. ఈ వ్యవస్థల కింద పూర్తి ఆయకట్టుకు రబీ సీజనులో సాగునీరు అందించేందుకు తగిన నిల్వలు ఉన్నాయన్నారు. ఈ మేరకు గోదావరి తూర్పు డెల్టా పరిధిలోని 1,05,341 ఎకరాలు, పిఠాపురం బ్రాంచి కెనాల్ కింద 32,507 ఎకరాలు, ఏలేరు రిజర్వాయర్ కింద 53,017 ఎకరాలు వెరసి 1,90,865 ఎకరాల ఆయకట్టుకు రబీ సాగునీరు అందించేందుకు ప్రతిపాదించగా జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారు. వచ్చే డిసెంబరు 1నుంచి ప్రారంభమయ్యే రబీ సీజనులో ఈ ఆయకట్టు రైతులు డిసెంబరు 31వ తేదీ నాటికి నాట్లు వేసుకుని 2025 మార్చి 31లోగా పంటలను పూర్తి చేసుకోవాలన్నారు. రబీ పంటలకు నీటివిడుదల లోపు జిల్లాలోని సాగునీటి వ్యవస్థల పటిష్టీకరణకు రూ.6 కోట్ల నిధులతో మంజూరు చేసిన పనులన్నింటినీ పూర్తిచేసి, బిల్లులు ఆమోదానికి సమర్పించాలన్నారు. రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా జిల్లాలోని సమ్మర్ స్టోరేజీలన్నింటిలో డిసెంబరులో ఒకసారి, మార్చిలో మరోసారి పూర్తిస్థాయికి నింపాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో కాకినాడ ఆర్డీవో మల్లిబాబు, పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి, పోలవరం ఎల్ఎంసీ ఎస్ఈ ఏసుబాబు, ఏలేరు ఇరిగేషన్ డివిజన్ ఈఈ శేషగిరిరావు, వ్యవసాయ శాఖ జేడీ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.


డీఆర్‌వోకు సమ్మె నోటీసు అందజేస్తున్న దృశ్యం

25 నుంచి 108 ఉద్యోగుల సమ్మె

కాకినాడ సిటీ, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): 108 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 25 నుంచి నిరవధిక సమ్మెకు సిద్ధపడుతున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం 108 ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు చెక్కల రాజ్‌కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పీవీవీ సత్యానారాయణ జిల్లా రెవెన్యూ అధికారికి, జిల్లా వైద్య ఆరోగ్యాధికారికి బుధవారం సమ్మె నోటీసులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 108 వ్యవస్థను ప్రభుత్వమే నిర్వహించాలని, ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ సభ్యులు ఉదయ్‌భాను, ఆర్.శేఖర్, సూర్యచంద్ర పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఎమ్మెల్యే దివ్య


టీడీపీ విప్‌గా నియమించిన సందర్భంగా సీఎం చంద్రబాబును మంగళగిరి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన తుని ఎమ్మెల్యే యనమల దివ్య

ధర లేక.. దిగుబడులు రాక


పత్తి మొక్కలను నరికివేస్తున్న రైతు మేడిబోయిన శివ

- పత్తి పంట తొలగిస్తున్న దుర్గాడ రైతులు
- పంటపై పిండినల్లి, లద్దిపురుగు ఉధృతి

గొల్లప్రోలు రూరల్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పంట ఏపుగా ఎదిగినా ధర లేక, దిగుబడులు రాక రైతులు పత్తి పంటను తొలగిస్తున్నారు. పంటపై పిండినల్లితోపాటు లద్ది పురుగు ఉధృతి అధికంగా ఉండడంతో కాయలు కాసినా పత్తి రావడం లేదని రైతులు చెబుతున్నారు. ఇదే పంటను సాగు చేసి పూర్తిగా నష్టాల్లో కూరుకుపోయే కంటే ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకుంటే నష్టాలు పూడ్చుకోవచ్చునని భావిస్తున్నారు.

గొల్లప్రోలు మండలం దుర్గాడలో పత్తి సాగు చేసిన రైతులు నష్టాలు ఊబిలో కూరుకుపోయారు. దిగుబడులు రాక, ధర లేక, కనీసం కూలీలకు చెల్లించాల్సిన డబ్బులు వచ్చే పరిస్థితి కానరాకపోవడంతో కష్టమైనా కన్నీటిని దిగమింగుకుంటూ పంటను తొలగిస్తున్నారు. బుధవారం ఇద్దరు రైతులు పత్తి మొక్కలను నరికివేయగా, మరికొందరు అదే బాటలో పయనించాలని నిర్ణయించుకున్నారు.

పరిస్థితులకు ఎదురొడ్డి..

కాకినాడ జిల్లాలో 5,300 ఎకరాల్లో రైతులు పత్తిసాగు చేస్తున్నారు. ఇందులో గొల్లప్రోలు మండలంలోనే 1080 ఎకరాల్లో పత్తి సాగువుతోంది. దుర్గాడలో 400 ఎకరాల్లో రైతులు పత్తి పంట పండిస్తున్నారు. ఈ ఏడాది పకృతి వైపరీత్యాలు కొంత ఇబ్బందికర పరిస్థితి కలిగించినా పత్తి సాగులో రైతులు ముందుకే సాగారు. తెగుళ్లు ముప్పేట దాడి చేయడంతో వారం, పదిరోజులకు ఒకసారి పురుగు మందులు పిచికారీ చేయాల్సి వచ్చింది. దీనితో పెట్టుబడులు సాధారణం కంటే రెట్టింపు అయ్యాయి. దీంతో కాయలు ఏపుగా కాసి పగిలినా పత్తి రాలేదు. దిగుబడి గణనీయం తగ్గిపోయింది.

పిండినల్లి, లద్దిపురుగు ఉధృతి

పత్తిపై ఈ ఏడాది తెగుళ్ల ప్రభావం అధికంగా ఉంది. పిండినల్లితోపాటు పొగాకులద్దిపురుగు వివిధ రకాల తెగుళ్లు ఆశించాయి. వీటి నివారణకు గతంలో ఎన్నడూ లేని విధంగా అధికంగా పురుగుమందులు వినియోగించారు. అయినా వాటి ఉధృతి తగ్గలేదు. గొల్లప్రోలు మండలంతో పాటు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఇదే పరిస్థితి ఉంది. మొదటి విడత దిగుబడులు ఆశాజనంగా వస్తాయని ఆశించిన రైతులకు నిరాశే మిగిలింది.

కూలీ సొమ్ములు రాక.. ధర లేక..

పత్తి సాగు చేసిన రైతులు కాయలు పగిలిన తర్వాత పత్తిని తీసేందుకు కూలీలను వినియోగిస్తే ఆ సొమ్ము రాని పరిస్థితి ఉంది. ఒక కూలీ కనీసం రెండు కిలోల పత్తి కూడా తీయలేకపోతున్నారు. కాని రోజుకు కూలీగా రూ.500 చెల్లించాల్సి వస్తోంది. దీనితో రైతులు రూ.400 వరకూ ఒక కూలీ వద్ద నష్టపోయే పరిస్థితి ఉంది. అదే సమయంలో పత్తి ధరలు గణనీయంగా పడిపోయాయి. కిలో పత్తి ధర రూ.80 వరకూ పలకగా ప్రస్తుతం నాణ్యతను బట్టి రూ.45-60 వరకూ మాత్రమే ఉంది. రైతులవద్ద సాధారణ నాణ్యతఉన్న పత్తిని రూ.48-52కు కొనుగోలు చేస్తున్నారు.

పరిశీలనకు శాస్త్రవేత్తలు

రైతులు పంటలు తొలగిస్తున్న విషయం తెలుసుకున్న వ్యవసాయశాఖ సహాయ సంచాలకురాలు పి.స్వాతి, మండల వ్యవసాయాధికారి కేవీవీ సత్యనారాయణ దుర్గాడలో పత్తి పొలాలను పరిశీలించారు. పిండినల్లి ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. పంటను పరిశీలించేందుకు శాస్త్రవేత్తలు గురువారం వస్తున్నట్లు ఏడీ తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలతో గురువారం కలెక్టర్ సమీక్షించనున్నారు.

పంపా రిజర్వాయర్ కింద రబీలో సాగునీరు విడుదల లేదు

జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్

కలెక్టరేట్(కాకినాడ), నవంబరు 13(ఆంధ్రజ్యోతి): అత్యవసర పనులు, మరమ్మత్తుల దృష్ట్యా పంపా రిజర్వాయర్ కింద ఆయకట్టుకు ఈ రబీలో సాగునీటి విడుదలకు అవకాశం లేదని జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పోలవరం ప్రాజెక్టును సత్వరం పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంకల్పానికి అనుగుణంగా ఈ పాజెక్టులో భాగమైన పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో పంపా రిజర్వాయర్‌కు ఎగువన అసంపూర్తిగా ఉన్న అక్విడెక్ట్ నిర్మాణాన్ని ఈ సీజన్‌లో చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. అలాగే ఇటీవల వరదల సమయంలో దెబ్బతిన్న పంపా రిజర్వాయర్ గేట్లకు ఈ సీజనులోనే మరమ్మతులు నిర్వహించి యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించేందుకు స్టేట్ డిజాస్టర్ మెనేజ్‌మెంట్ ఫండ్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలైన ఈరెండు పనులను అత్యవసరంగా ఈ సీజనులోనే నిర్వహించాల్సిన దృష్ట్యా పంపా రిజర్వాయర్ కింద ఆయకట్టుకు ఈ రబీ సీజనులో సాగునీటి విడుదల ఉండదన్నారు. రైతులు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న నిర్ణయానికి పంపా ఆయకట్టు రైతులందరూ సహకరించాలని కోరారు. ఈ రబీ సీజనులో రైతులు అపరాల సాగు మాత్రమే చేపట్టాలని పంపా ఆయకట్టు రైతులను కోరుతూ, అవసరమైన విత్తనాలు, సలహాలను వారికి అందించాలని వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన

తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించినదని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీత/హామీదార్లను కోరుతూ రుణగ్రహీత/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీత/హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయినది మరియు షెడ్యూల్ ఆసిలో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" "అక్కడ ఏమున్నదో అదే" "అక్కడ ఏది ఉంటే అదే" మరియు "ఎటువంటి ఆవలంబన లేని" ప్రాతిపదికన తేదీ: **25 నవంబర్ 2024న మ.12.30గం. నుండి మ.3.30 గం.వరకు** (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

రుణగ్రహీతలు మరియు బకాయి మొత్తం వివరాలు

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ ఖాతా సం	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీసు తేది	స్థూల బరువు	నికర బరువు
1	నిడదవోలే C3484 (AP)	xxxxxxxxxxx2283	నక్క సురేష్	53309	07-జూన్-24	7.85	7.07
2	రాజమండ్రి (AP)	xxxxxxxxxxx8673	దేవి భాగ్యలక్ష్మి ఇందన	311148.71	25-అక్టోబర్-24	84.2	71.6
3	ప్రత్తిపాడు C4042 (AP)	xxxxxxxxxxx1305	అలమంద నాగదుర్గ	112875	25-అక్టోబర్-24	25.8	24.4
4	కాకినాడ (AP)	xxxxxxxxxxx8934	[illegible]	248800	24-సెప్టెంబర్-24	66.8	59.8
5	దానవాయిపేట RUM (AP)	xxxxxxxxxxx5719	[illegible]	153113	25-అక్టోబర్-24	32.3	31.5
6	రాజమండ్రి (AP)	xxxxxxxxxxx0932	[illegible]	100993	25-అక్టోబర్-24	25	23.8

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్పు చేయు/ఖాతాను తొలగించు హక్కు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ కలిగియున్నది. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ విక్రయదారు వెబ్‌సైట్) మ.12.30 గం. నుండి మ.3.30 గం. (సమయం) వరకు నిర్వహించబడుతుంది. సవివరమైన నియమనిబంధనల కొరకు పేర్కొనబడిన వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ విక్రయదారు వెబ్‌సైట్)కు లాగాన్ చేయగలరు.

ప్రదేశం :తూర్పు గోదావరి జిల్లా | అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్



» నేడు బాలల దినోత్సవం సందర్భంగా..

భళా..బాల

బుడిబుడి అడుగుల బుజ్జాయిలు
బడిలోనే కాదు ఆటల గడిలో కూడా
చిచ్చర పిడుగులు అవుతున్నారు..

కొంతమంది అయితే
పలకాబలపం వయసు నుంచే
పతకాలపై కన్నేస్తున్నారు..

యోగాలో బాగా
రాణిస్తున్న వారూ ఉన్నారు..
వెయిట్ లిఫ్టింగ్‌లో 'కప్పుల' బరువులు
మోస్తున్న వారూ ఉన్నారు..

కొందరైతే చూడ్డానికి 'సాఫ్ట్'గా
కనిపిస్తారు కానీ
సాఫ్ట్‌బాల్ ఫీల్డ్‌లోకి దిగితే
షీల్డ్ గ్యారంటీ..

చిట్టిపొట్టి చిన్నారులు
చిన్నప్పటి నుంచే
సత్తా చాటుతున్నారు..

ఎత్తు తక్కువే కానీ
చెస్‌లో ఎత్తులకు
మాత్రం తక్కువ కాదని
అంటున్న మరికొందరు

బాక్సింగ్ రింగ్‌లో
కింగ్‌లున్నారు.
హార్ట్‌లను గెలిచే
ఆర్టిస్టులున్నారు..

ఈ తరం పిల్లలు
లిటిల్ విన్నర్స్..
పవర్ బూస్టర్స్
టాలెంట్‌లో మాస్టర్స్



చదువుతో పాటు వివిధ రంగాల్లో రాణిస్తున్నారు నేటి తరం బాలలు..స్పోర్ట్స్, యోగా, ఆర్ట్ ఇలా వివిధ విభాగాల్లో తమ సత్తా చాటుతున్నారు..ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కూడా అలాంటి చిచ్చర పిడుగులు ఎందరో ఉన్నారు. క్రీడల్లో అయితే జాతీయ స్థాయి వరకు ఎదుగుతున్నారు..పతకాలు సాధిస్తున్నారు.. అలాంటి లిటిల్ చాంప్స్ విశేషాలను నవంబరు 14న బాలల దినోత్సవం సందర్భంగా మీకు అందిస్తున్నాం..





చెస్‌లో సత్తాచాటుతున్న అనన్య

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం ఐఎల్‌టీడీ ప్రాంతానికి చెందిన 9ఏళ్ల చింతా అనన్య చదరంగం పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోంది. వరుస విజయాలు కైవసం చేసుకుంటూ అదరగొడుతోంది. తన ఏడో ఏటనే చెస్ అకాడమీలో శిక్షణలోకి ప్రవేశించిన ఈమె ఏడాది కాలంలోనే 40 టోర్నమెంట్లు ఆడింది. తన తండ్రి చింతా సత్యనారాయణ కూడా చదరంగం ప్లేయర్ కావడంతో అతడి స్ఫూర్తితో ఈ ఆటలోకి అడుగుపెట్టింది. దురదృష్టవశాత్తూ ఆమె తండ్రి రోడ్డు ప్రమాదంలో మరణించాడు. తండ్రి మరణం కుంగదీసినా ఆయన ఆశయాన్ని నిలబెట్టేందుకు తల్లి కళ్యాణి తన కుమార్తెను చదరంగంలో ప్రోత్సహిస్తున్నారు. రాష్ట్రస్థాయిలో 15 టోర్నమెంట్‌ల్లో పాల్గొన్న అనన్య ఐదు టోర్నమెంట్లలో విజేతగా నిలిచి రాజమహేంద్రవరం కీర్తిని ఇనుమడింపజేసింది. భవిష్యత్తులో ఈ చిన్నారిని ప్రోత్సహిస్తే జాతీయస్థాయిలో కూడా ఆడే సత్తా ఉంది.





వెయిట్ లిఫ్టింగ్‌లో బెస్ట్

చింతూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఈ బాలిక మట్టిలో మాణిక్యం. వెయిట్ లిఫ్టింగ్‌లో అసమాన ప్రతిభ కనబరుస్తూ అబ్బుర పరుస్తోంది. ప్రస్తుతం +87 కేటగిరిలో తన సత్తాచాటుతోంది. ఇప్పటికే సబ్‌జూనియర్, జూనియర్ విభాగాల్లో 37 పతకాలను సొంతం చేసుకుంది. వాటిలో రాష్ట్రస్థాయిలో 36, జాతీయస్థాయిలో ఒక పతకం సాధించింది. అనకాపల్లి, ఏలూరు, జగ్గయ్యపేట, విజయనగరం, కర్నూలు తదితర కేంద్రాల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో మధుచందన తన సత్తాచాటి 18 బంగారం, 10 రజతం, 8 కాంస్యం పతకాలు సాధించింది. 2023లో బీహార్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని కాంస్య పతకం సాధించింది. త్వరలో కృష్ణాజిల్లాలో నిర్వహించనున్న అండర్-19 స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు శిక్షణ తీసుకొంటోంది.

మధ్య తరగతి కుటుంబమే..

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరుకు చెందిన మధుచందన స్థానిక కస్తూర్బా బాలికల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. తండ్రి గుత్తుల శ్రీనివాసరావు. వీరిది దిగువ మధ్య తరగతి కుటుంబం. రోడ్డు పక్కన బజ్జీల బండే జీవనాధారం. మధుచందనకు వెయిట్ లిఫ్టింగ్‌లో రాణించాలన్న బలమైన కోరిక ఉంది. ఆర్థికలేమి వెనక్కు లాగుతున్నా ఆశయం కోసం ఆమె అహర్నిశలు కష్టపడుతోంది. 2017 నుంచే మధుచందన వెయిట్ లిఫ్టింగ్‌లో శిక్షణ తీసుకుంటోంది. చింతూరులోని శ్రీ వీరభద్ర పవర్ జిమ్ ఆమె శిక్షణ కేంద్రం. ఆది నుంచి జిమ్ యజమాని గోలి గంగాధర్ ఆమెకు శిక్షణ ఇస్తున్నారు. ఈమె కుటుంబ ఆర్థిక పరిస్థితిపై అవగాహన ఉన్న అతడు ఉచితంగానే శిక్షణ ఇస్తున్నారు.



లిటిల్ గ్రాండ్ మాస్టర్

కార్పొరేషన్(కాకినాడ), నవంబరు 13(ఆంధ్రజ్యోతి): గ్రాండ్ మాస్టర్ అవ్వాలన్నది అతడి లక్ష్యం. ఆ దిశగా ప్రయత్నిస్తూ చెస్‌లో ఆ బాలుడు విశేష ప్రతిభ కనబరుస్తున్నాడు. ఇప్పటివరకు 50వరకు పతకాలు సాధించి.. జాతీయస్థాయిలోను మూడు బంగారు పతకాలతో ఆకట్టుకుంటున్నాడు. కాకినాడకు చెందిన సూరాడ యశస్వి సత్యగంగాధర్ కాకినాడ కేంద్రీయ విద్యాలయంలో పదో తరగతి చదువుతున్నాడు. అతడి తండ్రి శ్రీనివాసరావు కాకినాడ ఇంటెలిజెన్స్ డిపార్టుమెంట్‌లో పనిచేస్తున్నారు. తల్లి మహాలక్ష్మి గృహిణి.

చెస్‌పట్ల మక్కువతో..

యశస్వికి చెస్‌పట్ల ఎప్పటినుంచో ఆసక్తి ఎక్కువ. దీన్ని గమనించిన తల్లిదండ్రులు అతడికి కేవీ ప్రసాద్ వద్ద కోచింగ్ ఇవ్వడం ప్రారంభించారు. అలా అతడు అనేక టోర్నమెంట్‌లో పాల్గొంటూ వెళ్లిన ప్రతిచోట విజయం సాధిస్తున్నాడు. కేంద్రీయ విద్యాలయ స్కూల్ తరఫున నేషనల్‌లో వరుసగా మూడు బంగారు పతకాలు సాధించాడు. మూడుసార్లు స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు ఎంపికయ్యాడు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జరిగే అనేక చెస్ టోర్నమెంట్‌లో ఎన్నో బహుమతులు పొందాడు. స్టేట్ లెవల్ చెస్ టోర్నమెంట్‌లో అనేక పతకాలు సాధించాడు. 2018 నుంచి 2024 వరకు చెస్‌లో ఇప్పటివరకు 50 పతకాలు సాధించాడు. ప్రస్తుతం మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్‌లో జరుగుతున్న ఎస్‌జీఎఫ్‌ఐ అండర్-17 చెస్ టోర్నమెంట్‌లో పాల్గొని ఆడుతున్నాడు. గంగాధర్‌కి చెస్ ఫిడే రేటింగ్ 1918గా ఉంది. ఇప్పటివరకు 15 బంగారు పతకాలు పొందాడు. గ్రాండ్ మాస్టర్ కావాలనుకుంటున్న ఈ బాలుడికి ఆల్ ది బెస్ట్ చెబుదాం..





సాఫ్ట్ బాల్ పోటీల్లో గ్రేట్

కరప, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఆమె సాఫ్ట్‌బాల్ పోటీల్లో రాణిస్తూ సత్తా చాటుతోంది. చిన్నప్పటినుంచి క్రీడలపై ఉన్న మక్కువతో ఓపక్క చదువులో రాణిస్తూ తనకిష్టమైన సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరుస్తోంది. ఆమె కాకినాడ జిల్లా కరప మండలం పెద్దాపురప్పాడు గ్రామానికి చెందిన పెద్దిరెడ్ల సాయిసింధూజ. గత ఐదేళ్లలో పలు జాతీయస్థాయిలో పోటీల్లో రాష్ట్ర జట్టు తరఫున పాల్గొని పలు పతకాలను సాధించింది. పెద్దాపురప్పాడు జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి ప్రాతినిథ్యం వహిస్తూ జిల్లా సాఫ్ట్‌బాల్ చరిత్రలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారిణిగా గుర్తింపు పొందింది. ఆమె జిల్లా జట్టు తరఫున 17 రాష్ట్రస్థాయి పోటీల్లోను, 23 జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని పలు ట్రోఫీలు సొంతం చేసుకుంది. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, తెలంగాణా, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో జాతీయస్థాయి క్రీడా పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో రాష్ట్ర జట్టు విజయం సాధించేందుకు దోహదపడింది. 2020లో చైనాలో జరిగిన సాఫ్ట్‌బాల్ అండర్-17 ఆసియా కప్‌లో మన దేశం తరఫున ప్రాతినిథ్యం వహించింది. వ్యాయామ ఉపాధ్యాయుడు బీవీవీఎస్ ప్రసాద్ శిక్షణలో జిల్లాకు, రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకొచ్చింది. ప్రస్తుతం సాయి సింధూజ స్పోర్ట్స్ కోటాలో నూజివీడు ట్రిపుల్‌ఐటీలో సీటు సాధించింది. తల్లిదండ్రులు దయకుమార్, పద్మావతి, పీడీ ప్రసాద్ ప్రోత్సాహంతో సాఫ్ట్‌బాల్ క్రీడల్లో రాణిస్తున్నానని, భవిష్యత్తులో పోలీసుశాఖలో ఉద్యోగం సాధించి ప్రజలకు సేవలు చేయాలన్నది తన ఆకాంక్షని సాయి సింధూజ తెలిపింది.



రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ

కాకినాడ అర్బన్, నవంబరు 13: కాకినాడ రూరల్ రమణయ్యపేట మున్సిపల్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు కె.ముత్యాల ముఖేష్, జె.అభిరామ్, సీహెచ్ ప్రేమ్‌కుమార్ స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్‌లో రాష్ట్రస్థాయి పోటీల్లో తమ సత్తాచాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 5నుంచి 7వరకు పల్నాడు జిల్లా నరసారావుపేటలో జరిగిన రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో అండర్-17 బాలుర 200 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ విభాగంలో కె.ముత్యాలముఖేష్ ద్వితీయస్థానం సాధించాడు. డిసెంబరులో గుజరాత్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ పోటీల్లో జె.అభిరామ్, సీహెచ్ ప్రేమ్‌కుమార్ అండర్-17 విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి డిసెంబరులో కోల్‌కత్తాలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల హెచ్‌ఎం సీబీవీ నాగేశ్వరరావు, పీఈటీ ఎస్‌కే అలీమ్‌పాషా ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

యోగాలో రాణిస్తున్నాడు..

సామర్లకోట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పదో తరగతి చదువుతున్న ఆ విద్యార్థి రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో ఎక్కడ యోగా పోటీలు జరిగినా అవార్డులు సాధిస్తున్నాడు. కాకినాడ జిల్లా సామర్లకోట పట్టణ పరిధిలో అయోధ్యరామపురం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో కిలారి యశ్వంత్ పదోతరగతి చదువుతున్నాడు. అతడు ఆరో తరగతి నుంచీ తన తండ్రి కిలారి వీరబాబు వద్దే యోగాసనాలపై ఆసక్తితో శిక్షణ పొందాడు. ఏడో తరగతి నుంచి జిల్లాలోనూ, పొరుగు జిల్లాలైన పశ్చిమగోదావరి, కృష్ణా, విశాఖ వంటి పలు జిల్లాలో జూనియర్స్ యోగాసనాల పోటీల్లో పాల్గొన్నాడు. ఏ పోటీలో పాల్గొన్నా ప్రథమ బహుమతిని కైవసం చేసుకోవడం విశేషం. అతడి తండ్రి ఆటోడ్రైవర్ అయినా యోగాసనాలు వేయడంలో ఎంతో పేరుంది. ఆంధ్ర రాష్ట్రంలోనే కాక ఒడిశా, పశ్చిమబెంగాల్, తెలంగాణ రాష్ట్రాల్లో జరిగిన పలు జాతీయస్థాయి యోగా పోటీల్లో పాల్గొని అత్యద్భుత ప్రతిభ కనబర్చి సభికులను, న్యాయనిర్ణేతలతో శెభాష్ అనిపించేలా యోగాసనాలు ప్రదర్శిస్తున్నాడు. అంతర్‌జిల్లాలస్థాయిలో భీమవరం, నరసాపురం, విజయవాడ, కాకినాడ, బిక్కవోలు తదితర ప్రాంతాల్లో జరిగిన యోగా పోటీల్లో పాల్గొని ప్రథమ బహుమతులు పొందానని యశ్వంత్ తెలిపాడు. తన పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయిరామకృష్ణతోపాటు తల్లిదండ్రులు వీరబాబు, అన్నపూర్ణ ప్రోత్సాహంతో తాను అవార్డులు దక్కించుకోగలుగుతానని అతడు చెప్తున్నాడు.



యోగాసనాలు వేస్తున్న యశ్వంత్




బంగారు పతకంతో శ్రీశ్రుత

కుస్తీలో సూపర్ టాలెంట్

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఉషు పోటీల్లో రాజమహేంద్రవరం నన్నయ మున్సిపల్ స్కూల్ విద్యార్థిని పి.శ్రీశ్రుత అత్యుత్తమ ప్రతిభ చాటుతోంది. నన్నయ మున్సిపల్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న ఆమె రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభ కబర్చి పలు పతకాలు సాధించారు. శ్రీకాకుళంలో జరిగిన 68వ ఏపీ ఎస్‌జీఎఫ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఉషు చాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించింది. గతేడాది స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్‌లో భాగంగా జరిగిన బాక్సింగ్‌లో కాంస్య పతకం అందుకుంది. ఇంటర్ అసోసియేషన్ మీట్ నేషనల్ బాక్సింగ్ పోటీల్లో 38కిలోల విభాగంలో(రూరల్ గేమ్స్ విభాగం) ఆమె బంగారు పతకం సాధించింది.






ఇంగ్లిష్‌లో మేటి ఈ బుడతడు

సామర్లకోట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతానికి చెందిన ఆ చిన్నారి ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడుతూ దుమ్ముదులుపుతున్నాడు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే రెండో తరగతి చదువుతూ పలక సైతం పూర్తిగా పట్టుకోలేని ప్రాయంలో ఆంగ్ల ప్రసంగం చేస్తూ.. స్వాతంత్య దినోత్సవ చరిత్రను ఐదు నిమిషాలపాటు అనర్గళంగా ఉపన్యసించి పాఠశాల విద్యార్థులనే కాదు అధ్యాపక బృందాన్ని సైతం అబ్బురపరిచారు. ఆ బాలుడు సామర్లకోట మండలం గొంచాల గ్రామానికి చెందిన కొల్లా జీవన్‌కుమార్. అతడు ఇదే గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రెండో తరగతి చదువున్నాడు. అతడి ఆంగ్ల ప్రసంగం వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో రాష్ట్ర స్థాయిలో ప్రాచుర్యం పొందాడు. ఈ బుడతడి ఆంగ్ల ప్రసంగాన్ని సామాజిక మాధ్యమాల్లో వీక్షించిన అప్పటి పెద్దాపురం డీఎస్పీ కె.లతాకుమారి స్వయంగా అభినందించి నగదుతోపాటు కొన్ని ఆట వస్తువులను బహుమతులుగా అందజేశారు.

పెన్సిల్ పొట్టుతో చాచా నెహ్రూ పటం



మండపేట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని మండపేట సంఘం కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాల చిన్నారులు చాచా నెహ్రూ చిత్రపటాన్ని పెన్సిల్ పొట్టుతో తయారు చేశారు. ఈనెల 14న ఆయన జయంతిని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులు పెన్సిల్ పొట్టును నిల్వ చేసి నెహ్రూ చిత్రపటం తయారీకి ఉపయోగించారు. ఐదో తరగతి విద్యార్థినులు తేజస్విని, అలేఖ్య, విషిత, భవాని అరగంటపాటు బుధవారం శ్రమించి చిత్రపటాన్ని తయారు చేశారని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.

ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి..

మరో నామినేషన్ దాఖలు



కాకినాడ జిల్లా కలెక్టర్‌కు ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి నామినేషన్‌ను అందిస్తున్న నారాయణరావు

కలెక్టరేట్(కాకినాడ), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికకు బుధవారం మరో నామినేషన్ దాఖలైంది. మంగళవారం మొదటి నామినేషన్ దాఖలు కాగా మరో నామినేషన్‌తో కలిపి ఇప్పటికి రెండు నామినేషన్లు దాఖలయ్యాయి.

డాక్టర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ద్రాక్షారామకు చెందిన గంధం నారాయణరావు కాకినాడ కలెక్టరేట్‌లో బుధవారం తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్‌కు నామినేషన్ పత్రాలు అందించారు. అనంతరం కాకినాడలోని క్లబ్ ఆవ రణల్లో సమావేశం జరిపారు. ఆయన మాట్లా డుతూ ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్య ర్థిగా తనను ప్రజాస్వామికవాదులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఎస్‌టీయూ, ప్రైవేటు స్కూల్స్ కళాశాలలు వివిధ ప్రజా సంఘాలు బలపరిచి గెలిపించాలని కోరారు. సభను ద్దేశించి ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సాయి శ్రీనివాసు మాట్లాడుతూ ఎస్టీయూ వల్లే రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెరిగాయన్నారు. వారి జీవితాల్లో వెలుగులు నింపాలని, వారిని రెగ్యు లర్ చేయాలని పోరాటం చేస్తున్నామ న్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం ఉపాధ్యాయులు అందరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు, ప్రైవేటు స్కూల్స్ యూనియన్ అధ్యక్షులు విశ్వేశ్వరరెడ్డి, శివ, ప్రసాద్, దొరబాబు, చలపతి పాల్గొన్నారు.

నేటి నుంచి సహకార వారోత్సవాలు

కార్పొరేషన్(కాకినాడ), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత సహకార వారోత్సవాలను ఈనెల 14 నుంచి 20 వరకు నిర్వహిస్తున్నట్టు జిల్లా సహకార అధికారి జి.వెంకటకృష్ణ తెలిపారు. వికసిత్ భారత నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర అంశంపై వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమాల్లో భాగంగా నేటి ఉదయం 10 గంటలకు డీసీఓ కార్యాలయంలో, పదిన్నరకు డీసీసీబీలోను సహకార ఉద్యమ బలోపేతంపై కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 15న సహకార సంఘాల్లో నూతన ఆవిష్కరణలు, సాంకేతికత అంశాలపై డీసీఎంఎస్‌లో 5.30కు కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 16న కేసీబీఎస్‌లో వ్యవస్థాపకత, ఉపాధి కల్పన నైపుణ్యాభివృద్ధి, 17న కోరంగిలో సహకార సంస్థలు వ్యాపార ప్రయోజక సంస్థలుగా రూపాంతరం చెందే అంశంపై, 18న ఆర్బిపట్నంలో సహకార సంఘాల మధ్య సహకారాన్ని పెంపొందించే అంశంపై, 19న కాకినాడ కోపరేటివ్ టౌన్ బ్యాంకులో బలహీన వర్గాల మహిళలకు, 20న జిల్లాలోని అన్ని పీఏసీఎస్‌ల సిబ్బందితో సమావేశం నిర్వహిస్తామన్నారు.

ఉప్పాడ తీరంలో కెరటాల ఉధృతి

రాకపోకలు బంద్

కొత్తపల్లి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఉప్పాడ తీరంలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. పౌర్ణమి దగ్గర కావడం, అల్పపీడనం తోడు కావడంతో బుధవారం రాత్రి రాకాసి కెరటాలు బీచ్‌రోడ్డుపైకి దూసుకొస్తున్నాయి. ఇక్కడి పరిస్థితిని గమనించిన కొత్తపల్లి పోలీసులు ఉప్పాడ బీచ్‌రోడ్డు గుండా వాహనాలు ప్రయాణించకుండా రోడ్డుకు అడ్డంగా బారికేడ్లు ఏర్పాటుచేసి రాకపోకలను నిలిపివేశారు.



సముద్రతీరం వద్ద కెరటాల ఉధృతికి ధ్వంసమైన బీచ్‌రోడ్డు

గండిపోశమ్మ ఆలయ పరిసరాల పరిశీలన

దేవీపట్నం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోనున్న మాతృశ్రీ గండిపోశమ్మ అమ్మవారి ఆలయాన్ని దేవదాయ ధర్మాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ కె.సూర్యారావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోలవరం ముంపునకు గురవుతున్న అమ్మవారి గుడి, నిర్మాణం తదితర విషయాలపై అధికారులతో మాట్లాడారు. అమ్మవారి ఆలయాన్ని వేరే ప్రాంతానికి తరలించకుండా అదే ప్రదేశంలో వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపడతామన్నారు. త్వరలో ఆలయ నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని ఆయన తెలిపారు.



గండిపోశమ్మ ఆలయ పరిసరాలు పరిశీలిస్తున్న రీజనల్ జాయింట్ కమిషనర్


పి.గన్నవరంలో పంటబోదెలోకి పడిపోయిన కారు

పంటబోదెలోకి దూసుకుపోయిన కారు

పి.గన్నవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పి.గన్నవరంలో ఓ కారు ప్రమాదవశాత్తూ పంట బోదెలోకి దూసుకెళ్లింది. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలానికి చెందిన కడలి సత్యనారాయణ వ్యవసాయశాఖ రిటైర్డ్ ఉద్యోగి. ఆయన కుటుంబం పి.గన్నవరంలో ఇంటి నిర్మాణం నిమిత్తం శ్రీకాకుళం నుంచి కారుపై వస్తుండగా మంగళవారం తెల్లావారుజామున పి.గన్నవరం మండలం బెల్లంపూడి గెదాలమ్మ అమ్మవారి ఆలయం దగ్గర్లో పంటబోదేలోకి దూసుకుపోయింది. దీంతో కారులో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా మరో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు.


అతి సూక్ష్మ స్వర్ణ శివలింగం..


తయారీలో నిమగ్నమైన కోటేశ్వరరావు

అతి సూక్ష్మ శివలింగం తయారీ

తుని రూరల్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం పర్వదినాన్ని పురస్కరించుకుని శివుడిపై ఉన్న భక్తిభావంతో కాకినాడ జిల్లా తునికి చెందిన స్వర్ణకారుడు కోటేశ్వరరావు అతి సూక్ష్మ స్వర్ణ శివలింగాన్ని తయారు చేశాడు. 100 మిల్లీ గ్రాముల బంగారాన్ని ఉపయోగించి 3గంటల సమయంలో శివలింగాన్ని తయారు చేశాడు. ఆయనకు స్వర్ణకారులు, తుని పట్టణవాసులు నుంచి అభినందనలు తెలిపారు.

కన్నుల పండువగా సత్యదేవుడి నౌకావిహారం



అన్నవరం పంపా నదిలో హంసవాహనంపై విహరిస్తున్న సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్లు

- ఘనంగా స్వామివారి తెప్పోత్సవం
- భక్తి, శ్రద్ధలతో వీక్షించిన భక్తులు

అన్నవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): అన్నవరంలో సత్యదేవుడి తెప్పోత్సవం వైభవంగా జరిగింది. సాయంత్రం 5గంటలకు ప్రధానాలయం నుంచి సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్లను, క్షేత్రపాలకులైన సీతారాములను మేళతాలాలు, వేదమంత్రాల నడుమ ఘాట్‌రోడ్డు గుండా పంపా సరోవర తీరానికి తోడ్కొనివచ్చారు. అక్కడ వివిధ సుగంధభరిత పుష్పమాలికలతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దిన ప్రత్యేక వేదికపై స్వామి, అమ్మవార్లను, మరో వేదికపై సీతారాములను ఆశీనులు గావించి పండితుల వేదస్వస్తితో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం శ్రీసూక్త పురుషసూక్త విధానంలో తులసి ధాత్రి(ఉసిరి, తులసి) పూజను ప్రధానార్చకులు కోట సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అర్చకస్వాములు నిర్వహించారు. కార్తీకమాసంలో వచ్చే క్షీరాబ్ది ద్వాదశి రోజున శ్రీ మహావిష్ణువు యోగనిద్ర నుంచి మేల్కొనడానికి ప్రతీకగా ఈ వేడుక జరపడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీమ హావిష్ణువు స్వరూపుడైన సత్యదేవుడికి ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ఏటా తెప్పోత్సవం నిర్వహిస్తారు. పంపా తీరంవద్ద ప్రత్యేకపూజలు తర్వాత స్వామి,అమ్మవార్లను, క్షేత్రపాలకులను ప్రత్యేకంగా రూపొందించిన హంస వాహనంలో రుద్రాక్ష మండపంలో ఆశీనులు గావించి వేదస్వస్తి పలుకుతూ హారతులిచ్చారు. అనంతరం పంపాతీరంలో భక్తుల గోవిందనామస్మరణల నడుమ మూడుసార్లు ప్రదక్షిణ చేయించారు. వైదిక కార్యక్రమాలను ఇంద్రగంటి బుల్లి, చామర్తి కన్నబాబు, పాలంకి చిన్న పట్టాభి, వేదపండితులు చిట్టి శివ, గంగబాబు, గొల్లపల్లి ఘనాపాఠి నిర్వహించారు. ఈవో రామచంద్రమోహన్, చైర్మన్ రోహిత్ పాల్గొన్నారు. వేడుకను తిలకించేందుకు విచ్చేసిన ప్రముఖులకోసం ప్రత్యేక గ్యాలరీని ఏర్పాటు చేశారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

అంగరంగ వైభవంగా లక్ష్మీనరసింహస్వామి తెప్పోత్సవం

- అశేషంగా తరలివచ్చిన భక్తజనం

కోరుకొండ, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి క్షీరాబ్ధి ద్వాదశి పర్వదినం సందర్భంగా బుధవారం రాత్రి దేవుని కోనేటిలో స్వామి తెప్పోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంనుంచి మేళతాళాలు, మంగళవాయిద్యాలు,వేదమంత్రోచ్చారణల మధ్య స్వామిని ప్రత్యేక పల్లకిలో ఆశీనులు గావించి గిరి ప్రదక్షిణగా దేవుని కోనేరు వద్దకు తోడ్కొని వచ్చారు. ఆలయ అనువంశక ధర్మకర్త పరాసరరంగరాజ భట్టర్ ఆధ్వర్యంలో పెద్దింటి, పెరవళి, పెదపాటి అనువంశక అర్చక స్వాములు వైకాసనఆగమశాస్త్రం ప్రకారం స్వామికి దేవుని కోనేరువద్ద ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అన్నవరందేవస్థానం అధికారులు స్వీయ పర్యవేక్షణలో పోలీస్ ఉన్నతాధికారుల బందోబస్తువద్ద స్వామిని కోనేటిలో హంస వాహనంపై ఆశీనులుగావించారు. లక్ష్మీనరసింహస్వామికి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దంపతులు, తహసీల్దార్ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి హంస వాహనం మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్చారణల మధ్య స్వామి భవనాసిన దివ్యకోనేటిలో మూడుసార్లు హంస వాహనంపై స్వామివారు విహరించారు. ఈ సందర్భంగా కార్తీక దీపాలను వెలిగించి వేద పండితులు, అర్చక స్వాములు తెప్పోత్సవం నుంచి దేవుని కోనేటిలో వదిలారు. కోరుకొండ, కాపవరం, పశ్చిమగోనగూడెం, జంబుపట్నం, శ్రీరంగపట్నం పరిసర గ్రామాల నుంచి వేలాదిమంది భక్తజనం దేవుని కోనేటి వద్దకు చేరుకుని స్వామి తెప్పోత్సవం కన్నుల విందుగా తిలకించి పులకించారు. స్వామిని హంసవాహనంపైనుంచి తోడ్కొని వచ్చి దేవుని కోనేటివద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో ఆశీనులు గావించి ప్రత్యేక సేవాకాలం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దంపతులు, వారి కుటుంబసభ్యులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తనకాల నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ కర్రి లక్ష్మిసరోజ, మాజీ సర్పంచ్ అడపా వీరబాబు, అన్నవరం దేవస్థానం సూపరింటెండెంట్ రమణ, కోరుకొండ సీఐ వై.సత్యకిషోర్, ఎస్ఐ శ్యామసుందర్ బందోబస్తు నిర్వహించారు.


స్వామికి ప్రత్యేక సేవాకాలం


కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి క్షీరాబ్ది ద్వాదశి తెప్పోత్సవం

కొండ చిలువ హల్‌చల్

మోతుగూడెం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): చింతూరు మండలం మోతుగూడెం పోలీస్‌స్టేషన్ వద్ద పది అడుగుల కొండ చిలువ హల్‌చల్ చేసింది. దీన్ని గమనించిన ఏపీఎస్పీ కానిస్టేబుల్ పట్టుకుని అడవిలో వదిలిపెట్టారు.


కొండ చిలువను అడవిలో వదులుతున్న దృశ్యం

41వ సారి రక్తదానం చేసిన ఉపాధ్యాయుడు

కొత్తపల్లి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం మూలపేట సెజ్ పునరావాస కాలనీ ప్రాథమిక ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయుడు అడపా వెంకట శ్రీనివాసరావు 41వ సారి రక్తదానం చేశారు. తలసేమియా చిన్నారుల కోసం కాకినాడ చేయూత బ్లడ్ బ్యాంక్ గురువారం ఏర్పాటు చేసిన శిబిరంలో ఆయన ఈ రక్తదానం చేశారు. ఆయన చేయూత బ్లడ్‌బ్యాంక్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.


రక్తదానం చేస్తున్న ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు

1250 కిలోల నకిలీ టీపొడి పట్టివేత

గోకవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): గోకవరం మండలం రంపఎర్రంపాలెం గ్రామంలో గోకవరం పోలీసులు దాడి చేసి 31 బస్తాల్లో నిల్వ చేసిన 1250 కిలోల నకిలీ టీపొడిని బుధవారం స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి గోకవరం ఎస్ఐ పవన్ కుమార్ విలేకరులకు తెలిపిన వివరాలివి. తమకు అందిన సమాచారం మేరకు రంపఎర్రంపాలెంలోని శ్రీ వెంకటరామ రైస్‌మిల్‌కు వెళ్లి తనిఖీ చేయగా అందులో అక్రమంగా తయారు చేస్తున్న నకిలీ టీపొడిని గుర్తించామన్నారు. 31 బస్తాల్లో 1250 కిలోల టీపొడిని పట్టుకున్నామన్నారు. టీపొడి తయారు చేయడానికి ఉపయోగించే ముడిసరుకు క్రీం కలర్ కలిగిన బ్యాగులు 15, బూడిద రంగు కలిగిన బ్యాగులు 14, బట్టల సోడా 2 బ్యాగులను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. కోరుకొండ సీఐ వై.సత్యకుమార్ ఆదేశాల మేరకు జిల్లా గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్, రెవెన్యూ అధికారుల సమక్షంలో టీపొడి శాంపిళ్లను తీసి ల్యాబ్‌కి పంపించామన్నారు.నకిలీ టీపొడి, ముడిసరుకులను సీజ్ చేశామని వారిపై కేసు నమోదు చేసి చర్యలుతీసుకుంటామని ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు.


నకిలీ టీపొడితో పట్టుబడిన బస్తాలు

భారీగా సెల్‌ఫోన్ల రికవరీ

- కాకినాడలో 600 సెల్‌ఫోన్లు బాధితులకు అప్పగింత
- మొబీ ట్రాక్ కాకినాడ పోలీస్‌కి విశేష స్పందన
- కాకినాడ ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపిన బాధితులు


పోలీసులు స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్లు


విద్యార్థినికి సెల్‌ఫోన్ అందిస్తున్న కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

కాకినాడ క్రైం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో భారీగా సెల్‌ఫోన్లు రికవరీ చేశారు. కాకినాడ జిల్లా చోరీకి గురైన రూ.78లక్షల విలువ చేసే 600 మెగా సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని ఎస్పీ బాధితులకు అప్పగించారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న మొబీ ట్రాక్ కాకినాడ పోలీస్ సేవలకు విశేష స్పందన లభిస్తోంది. ఖరీదైన సెల్‌ఫోన్లను తమకు అప్పగించిన ఎస్పీకి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. కాకినాడజిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో చోరీకి గురైన సెల్‌ఫోన్లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రదర్శించారు. వీటిని పరిశీలించి సంబంధిత సెల్‌ఫోన్ల బాధితులకు అందించారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో చోరీ, మిస్ అయిన ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానంతో మొబీ ట్రాక్ కాకినాడ పోలీస్ సేవల ద్వారా స్వాధీనం చేసుకున్నామన్నారు. రూ.78లక్షల విలువ చేసే 600 సెల్‌ఫోన్లను సంబంధిత లబ్ధిదారులకు అందించామన్నారు. ఇప్పటివరకు మొబీ ట్రాక్ కాకినాడ పోలీస్ సేవల్లో ఇదే మెగా సెల్‌ఫోన్ల రికవరీగా నిలిచిందన్నారు. సెల్‌ఫోన్ల రికవరీలో భాగంగా కాకినాడ ఐటీ కోర్ బృందం, జిల్లాలోని పోలీస్‌స్టేషన్ల క్రైం బృందాల సంయుక్త కృషితో పెద్ద ఎత్తున రికవరీ చేశామన్నారు. సెల్‌ఫోన్ చోరీకి గురైనా, మిస్సింగ్ అయినా మొబీ ట్రాక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రికవరీ కోసం విశేష కృషి చేసిన ఐటీ కోర్ టీం ఇన్‌స్పెక్టర్ డి.దుర్గాప్రసాదరెడ్డి, ఐటీ కోర్ బృందం సభ్యులు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐ, సిబ్బందిలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. చోరీకి గురైన ఖరీదైన సెల్‌ఫోన్లను రికవరీ చేసి తమకు అందజేసిన ఎస్పీ విక్రాంత్‌పాటిల్, పోలీసు అధికారులు, సిబ్బంది లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

కడియంలో ట్రైనీ కలెక్టర్ల పర్యటన


కడియపులంక అంతరాష్ట్ర పూలమార్కెట్‌లో ట్రైనీ కలెక్టర్లకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

కడియం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): వివిధ రాష్ట్రాలకు చెందిన ట్రైనీ కలెక్టర్లు క్షేత్రస్థాయి రెండురోజుల శిక్షణలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా కడియం మండలంలోని కడియపులంక, కడియం గ్రామాలను బుధవారం సందర్శించారు. ట్రైనీ కలెక్టర్లు అనురాగ్ బాబెల్(టీమ్ లీడర్), ప్రియారాణి, ఎస్.బేగం, పారత్, కె.భక్తి, నిరంజన్ జయదేవరావు (అసిస్టెంట్ టీమ్ లీడర్), టి.నాగి, ఎ.మిశ్రా, స్నేహ పన్నాలు బృందంగా ఈ గ్రామాలను సందర్శించారు. కడియపులంకలో సర్పంచ్ ఇన్‌చార్జి పాటంశెట్టి రాంజీ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పంతం గణపతి వారికి స్వాగతం పలికారు. పూలమార్కెట్‌లో పూల ఉత్పత్తి, ఏపీ ప్రాంతాలకు పూలు సరఫరా అవుతున్నాయి. ఈ ప్రాంతంలో పండే పూలు, ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకునే పూలు తదితర విషయాలను వ్యాపారులను అడిగారు. అనంతరం కడియం మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్ వారికి స్వాగతం పలికారు. మండల పరిషత్‌లో ఉన్న శాఖలు, అభివృద్ధి పనులు అమలు వంటి వాటిని పరిశీలించారు. మహిళా సమాఖ్య భవనంలో మహిళలు తయారు చేస్తున్న అగరబత్తీ కేంద్రాన్ని ట్రైనీ కలెక్టర్ల బృందం సందర్శించారు. తయారీ విధానం, మార్కెటింగ్, తయారీకి వాడే పదార్థాలు వంటి వాటిని అడిగి తెలుసుకున్నారు. మహిళా ట్రైనీ కలెక్టర్లు అగరబత్తీలను తయారు చేసే మహిళలతో కలిసి అగరబత్తీలను తయారు చేశారు. కడియంలో ఉన్న పరిశ్రమను పరిశీలించారు. ఉత్పత్తి మార్కెటింగ్ వంటి విషయాలు తెలుసుకున్నారు. అనంతరం కడియం గ్రామ పంచాయతీకి చేరుకున్నారు. సర్పంచ్ మోసిగంటి సత్యవతి, ఉపసర్పంచ్ వెలుగుబంటి రఘురామ్(నాని)లు ట్రైనీ కలెక్టర్ల బృందానికి స్వాగతం పలికారు. అక్కడ మహిళలు కొబ్బరి పీచుతో తయారు చేస్తున్న వివిధ ఉత్పత్తులను పరిశీలించారు. డీఆర్‌డీఏ పీడీ ఎన్వీవీఎస్ మూర్తి, ఎంపీడీవో రమేష్, ఉద్యానశాఖ అధికారి సుధీర్‌కుమార్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.


కడియంలో అగరబత్తీలు తయారు చేస్తున్న ట్రైనీ కలెక్టర్లు

నా చిన్ననాటి కల

అనురాగ్, రాజస్థాన్, ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ - ఐఎఫ్ఎస్



మాది రాజస్థాన్ రాష్ట్రం. సివిల్స్‌లో మంచి ర్యాంకు సాధించి జాతీయ కొలువు సాధించాలనేది నా చిన్ననాటి కల. బెంగుళూరు దయానందసాగర్ విశ్వవిద్యాలయంలో బీటెక్ కంప్యూటర్ సైన్సు చదివాను. ఫారెస్టు అధికారి పి.శ్రీనివాస్ నాకు ఆదర్శం. తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల ప్రోత్సాహంతో డిల్లీలో శిక్షణ పొంది ఇండియన్ ఫారెస్టు సర్వీస్ ఉద్యోగం సాధించాను.

మంచి ర్యాంకు సాధించా

అటుల్, ఉత్తరప్రదేశ్, ఇండియన్ ఫారెన్ సర్వీస్ - ఐఎఫ్ఎస్



మాది ఉత్తర ప్రదేశ్. డిల్లీ విశ్వవిద్యాలయంలో బీఎస్సీ(భౌతికశాస్త్రం) చదివాను. సివిల్స్ ప్రిపేరవుతూ యూపీఎస్సీలో మంచి ర్యాంకు సాధించాను. ఇండియన్ ఫారెన్ సర్వీసెస్ అధికారి జయశంకర్ నాకు స్ఫూర్తి. తండ్రి ఉపాధ్యాయుడు. తల్లి గృహిణి. సోదరి పీహెచ్‌డీ చదివి ఉద్యోగంలో ఉన్నారు.

తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంది

నిరంజన్, మహారాష్ట్ర, ఇండియన్ పోలీస్ సర్వీస్ - ఐపీఎస్



మాది మహారాష్ట్ర. పూణే విశ్వవిద్యాలయంలో బీటెక్ మెకానికల్ ఇంజనీరింగ్ చదివాను. ఇండియన్ సర్వీసెస్‌లో మంచి హోదాలో చూడాలనేది మా తల్లిదండ్రుల కల. వారి ప్రోత్సాహంతో యూపీఎస్సీలో మంచి ర్యాంకు సాధించి ఇండియన్ పోలీస్ సర్వీస్ ఉద్యోగం సాధించాను.

మంచి ఉద్యోగం కల

సహిదా, తమిళనాడు, ఇండియన్ రెవెన్యూ సర్వీస్ - ఐఆర్ఎస్



మాది తమిళనాడు. సివిల్ సర్వీసెస్‌లో మంచి ఉద్యోగం పొందాలనేది కల. తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడైంది. ప్రణాళికాబద్ధంగా చదవగా ఇండియన్ రెవెన్యూ సర్వీస్ ఉద్యోగం లభించింది.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

నటీనటులు కావలెను

వినాయక ఫిలింస్ బ్యానర్‌లో నిర్మించే సినిమాకు నటీనటులు, అసిస్టెంట్ డైరెక్టర్స్ కావలెను. 17 నవంబరు ఆదివారం పి.గన్నవరం సెల్: 9121939706

Ajd:199768

4 Lines CLASSIFIED Rs.230/- Only

హత్య కేసులో నిందితుడికి జైలు

జగ్గంపేట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): హత్య కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి పెద్దాపురం ఏడీ ఫాస్ట్‌ట్రాక్ జిల్లా కోర్టు జీవిత ఖైదు విధిస్తూ బుధవారం తీర్పు చెప్పింది. సీతానగరం గ్రామానికి చెందిన వానిశెట్టి సింహాచలం, నైనపె శ్రీను కల్లు గీత కార్మికులు. ఇద్దరూ పక్కపక్కనే వ్యాపారం చేస్తుండేవారు. సింహాచలం భార్యతో శ్రీను వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. దీనికి బత్తిన భవానీ అనే మహిళ సహకరించేది. ఈ విషయం తెలుసుకున్న సింహాచలం వెంట తెచ్చుకున్న కల్లు గీత కత్తితో నరికాడు. దీంతో ఆమె అక్కడికక్కడే చనిపోయింది. తర్వాత వెంటనే కల్లు అమ్ముతున్న శ్రీను వద్దకు వెళ్లి అతడిని నరికాడు. అతడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. ఈ ఘటన 2013 ఏప్రిల్ 11వ తేదీన జరిగింది. దీనిపై విచారణ చేసిన కోర్టు సింహాచలానికి జీవిత ఖైదు విధించింది.

రైలు ఢీ కొని వ్యక్తి మృతి

తుని రూరల్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): తుని రైల్వే స్టేషన్ శివారు ఓ వ్యక్తిని గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో మృతి చెందాడు. రాజీవ్ కాలనీ ఎదురుగా పట్టాలు దాటుతుండగా విశాఖపట్నం వైపు వెళుతున్న రైలు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. మృతదేహం వద్ద ఏ ఆధారాలు లేకపోవడంతో కేసు నమోదు చేసిన రైల్వే ఎస్ఐ శ్రీనివాసరావు మృతదేహాన్ని ఏరియా హాస్పటల్ మార్చురీకి తరలించారు. మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే తుని రైల్వే పోలీసులను 9490619020లో సంప్రదించాలని కోరారు.

ఎటపాకలో వ్యాయామ ఉపాధ్యాయుడి ఆత్మహత్య


నాగరాజు (ఫైల్)

ఎటపాక, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో వ్యాయామ(పీఈటీ) ఉపాధ్యాయుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎటపాక మండలం కేఎన్‌పురం(కొత్తూరు నారాయణపురం)కు చెందిన కణితి నాగరాజు (28) కుటుంబ కలహాలతో 3రోజుల క్రితం పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఆయన్ను భద్రాచలం ఏరియా వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మంగళవారం అర్ధరాత్రి మృతి నాగరాజు చెందాడు. వ్యాయామ ఉపాధ్యాయుడిగా రాజవొమ్మంగి జడ్పీ హెచ్‌ఎస్‌లో ఈయన పనిచేస్తున్నాడు. ఆయన భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఇసుక తవ్వడానికి వెళ్లి వ్యక్తి మృతి

కోటనందూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): తాండవ నదిలోకి ఇసుక తవ్వకానికి వెళ్లిన వ్యక్తి నీటి మునిగి మృతిచెందాడు. పోలీసులు వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా కోటనందూరు మండలం బొద్దవరం గ్రామానికి చెందిన కొత్తపల్లి అప్పలనాయుడు (40) గ్రామ శివారులో గల అర్తమూరు రెవెన్యూలో తాండవనదిలో బుధవారం ఇసుక తవ్వకానికి ఎడ్లబండితో వెళ్లాడు. లోతు ఎక్కువగా ఉండడంతో పాటు పెద్దగొయ్యి కూడా ఉండడం గమనించకపోవడంతో నీటిలో పడిపోయాడు. దీంతో కింద పడినవ్యక్తి పైకి రాలేదు. ఎడ్లుబండి కూడా మునిగిపోవడంతో ఒక ఎద్దు కూడా చనిపోయింది. దీంతో ఆ కుటుంబంలో విషాదచాయలు అలముకున్నాయి. వ్యవసాయ కూలీ పని చేసుకుంటున్న ఆ కుటుంబం రోడ్డున పడింది. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని అతికష్టంమీద పైకి తీసి పోస్టుమార్టం నిమిత్తం తుని ఏరియా ఆసుపత్రికి తరలించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు.


నదిలో నుంచి అప్పలనాయుడు మృతదేహాన్ని బయటకు తెస్తున్న దృశ్యం

రాజమండ్రి : శ్యామల
రాజమండ్రి : ఊర్వశి
రాజమండ్రి : సూర్యప్యాలెస్
కాకినాడ : ఆనంద్ సినిమాస్
కాకినాడ : దేవి సినిమాస్
కాకినాడ : తిరుమల
అమలాపురం : VPC కాంప్లెక్స్
మండపేట : సప్తగిరి
పిఠాపురం : సత్య
పెద్దాపురం : వీరభద్ర
జగ్గంపేట : నాగేశ్వర
ఏలేశ్వరం : జయశ్రీ
తాటిపాక : శ్రీనివాస
మలికిపురం : పద్మజకాంప్లెక్స్
సామర్లకోట : విఘ్నేశ్వర
తుని : రామ
రావులపాలెం : పద్మశ్రీ
రామచంద్రాపురం : కిషోర్
కొత్తపేట : సత్యచంద్ర
యానాం : పద్మ పి.ప్యాలెస్
ద్రాక్షారామం : శ్రీలక్ష్మి
నామవరం : వియస్ మహల్
కడియం : వెంకటసూర్య
అనపర్తి : సత్యగౌరి
లక్కవరం : వేణుగోపాల కాంప్లెక్స్
ముమ్మడివరం : కృష్ణ
అన్నవరం : NVR మల్టీప్లెక్స్
గొల్లప్రోలు : గోవింద మహల్
కిర్లంపూడి : సూర్యరమ కాంప్లెక్స్
చింతూరు : ఓమ్‌నవయుగ
సీతానగరం : గీతాసినిమాస్
రాజోలు : ఫోర్ షోస్ సినీప్లెక్స్
అంగర : భీమేశ్వర
వేళంగి : శ్రీనివాస
జి. కొత్తపల్లి : శ్రీగోపికృష్ణ సినీప్లెక్స్
రాయవరం : రాయల్‌టాకీస్
కాట్రేనికోన : పరమేశ్వర

EPIC EMOTIONS



నేడు మధుమేహ వ్యాధి నివారణ శిబిరం

సామర్లకోట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ మధుమేహ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా సామర్లకోట లయన్స్ క్లబ్ ఆవరణలో లయన్స్ క్లబ్ సౌజన్యంతో ఉచిత మధుమేహ వ్యాధి నివారణ శిబిరం గురువారం ఉదయం 9 గంటల నుంచి నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఈదర ఈశ్వరకుమార్, చిత్తులూరి రాజాలు పేర్కొన్నారు.

చేబ్రోలులో నగరవనం ఏర్పాటుకు చర్యలు



చేబ్రోలులో పరిశీలన చేస్తున్న అధికారులు

గొల్లప్రోలు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో నగరవనం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని రాజమహేంద్రవరం కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ బీఎస్ఎస్‌మూర్తి తెలిపారు. జిల్లా అటవీ శాఖాధికారి రవీంద్రనాథ్‌రెడ్డితో కలిసి ఆయన నగరవనం ఏర్పాటుకు ప్రతిపాదించిన చేబ్రోలు కంకరగని ప్రాంతాన్ని బుధవారం పరిశీలించారు. చేపట్టాల్సిన పనులపై ఆరా తీశారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగేశ్వరరావు ఉన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం : తుమ్మల

పెద్దాపురం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రక్తదానం ప్రాణదానంతో సమానమని జనసేన కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. మండలంలోని ఆనూరులో గ్రామ యువత, శ్రీయ వసేన సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. తోట సుబ్బారావు నాయుడు, సింగన అరవింద్ కుమార్, కర్రి వీరశివ, ఎస్ఆర్ నాయుడు, సాయి, సరోజ వాసు, సూరజ్ పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి గ్రామోత్సవం

పిఠాపురం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పట్టణంలో వేంచేసి ఉన్న రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం స్వామి,అమ్మవార్లను ఉత్సవమూర్తులను శేషవాహనంపై ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. పురవీధుల్లో ఉత్సవం జరిగింది. ఆలయ అర్చకుడు పి.విజయజనార్ధనాచార్యులు పూజాది కార్యక్రమాలు జరిపించగా, ఈవో నున్న శ్రీరాములు, ఆలయ అభివృద్ధి సేవాసమితి అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీనివాస్, రామ్మోహన్, కొల్లూరి లక్ష్మి ప్రియాంక, ఆలయ సిబ్బంది సత్యనారాయణ తదితరులున్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పిఠాపురం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పిఠాపురం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఈ శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ పెద్దాపురం ఈఈ ఏవీఎస్‌డీఎస్ ప్రభాకర్ తెలిపారు. పిఠాపురం సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 11కేవీ టిడ్కో, చిత్రాడ ఫీడర్లపై ట్రీ టిమ్మింగ్ నిమిత్తం శుక్రవారం ఉదయం 7నుంచి మధ్యాహ్నం 12గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు చెప్పారు. పట్టణంలోని జగ్గయ్యచెరువు కాలనీ, వైఖిప్, క్రిష్ లేఅవుట్లు, ప్రభుత్వాసుపత్రి, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, మాధవస్వామి గుడి, అంబేడ్కర్ సెంటర్, రథాలపేట, వస్తాదు వీధి, కోటవారి వీధి, జడ్జి క్వార్టర్స్ చంద్రంపాలెంప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

రూరల్‌లో...

పి.దొంతమూరు విద్యుత్‌సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్‌లైన్ల మరమ్మతుల నిమిత్తం, నూతన లైన్ ఏర్పాటు కోసం శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకూ కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ ప్రభాకర్ తెలిపారు. పి.దొంతమూరు, వెల్దుర్తి, బి.కొత్తూరు, జగపతిరాజపురం గ్రామాల్లో సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి నారాయణరావును గెలిపించాలి

ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సాయి శ్రీనివాస్ పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న సాయి శ్రీనివాస్

కాకినాడ సిటీ, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామిక వాదులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఎస్టీయూ, ప్రైవేటు స్కూల్స్, కళాశాలలు, వివిధ ప్రజా సంఘాలు బలపరిచిన ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గంధం నారాయణరావును గెలిపించాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.సాయిశ్రీనివాస్ పిలుపునిచ్చారు. కాకినాడ లేడీస్ రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో బుధవారం ఉపాధ్యాయ సంఘాలు, ప్రైవేటు, పాఠశాలలు, కళాశాలల ప్రతినిధుల సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీయూ వల్లే రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెరిగాయన్నారు. వారి జీవితాల్లో వెలుగులు నింపాలని, వారిని రెగ్యులర్ చేయాలని పోరాటం చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం ఉపాధ్యాయులందరూ సైనికుల్లా పని చేయాలన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు మాట్లాడుతూ పెద్దల సభకు పెద్దాయనను పంపుదామన్నారు. ప్రైవేటు స్కూల్స్ యూనియన్ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి, డిగ్రీ కళాశాలల యూనియన్ అధ్యక్షుడు ప్రసాద్, విద్యాసంస్థల ప్రతినిధులు చలపతి, శివప్రసాద్, శ్రీనివాస్, దొరబాబు, డానియల్‌బాబు, ప్రసంగించారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి గంధం నారాయణరావును సభకు పరిచయం చేశారు. సమావేశంలో ఉపాధ్యాయ, ప్రజా సంఘాలు, విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

'చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటాం'



కార్యక్రమంలో మాట్లాడుతున్న బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఆదిలక్ష్మి

కాకినాడ రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రూరల్ మండలం తూరంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడు విద్యార్థినులపై అసభ్యకరంగా ప్రవర్తించిన విషయంపై స్పందించిన రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ సభ్యురాలు టి.ఆదిలక్ష్మి బుధవారం పాఠశాలను సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడగా ఆంగ్ల ఉపాధ్యాయుడు మహమ్మద్ తానీషా వలీబాబా తమకు అసభ్యకర వీడియోలు చూపించేవాడని, బాలికలను అసభ్యకరంగా తాకేవాడని, తరగతి గది తలుపులు మూసివేసి విద్యాబోధన చేసేవాడని తెలిపారు. పరీక్షా పేపర్లను విద్యార్థులతో మూల్యాంకనం చేయించేవాడని తెలిపారు. ఆదిలక్ష్మి మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మీకు సహకారం అందిస్తుందని, ఎవరైనా మీపట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా, లైంగిక వేధింపులకు గురిచేసినా తమ దృష్టికి తీసుకువస్తే అటువంటి వారిపై పోక్సో చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయిని కడలి విజయదుర్గ అధ్యక్షతన జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ, విద్యాశాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు బాలల హక్కులు, పరిరక్షణ, బాలలపై జరుగుతున్న వేధింపులు అరికట్టడం, బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహనా సదస్సును నిర్వహించారు. బాలలు ఏమైనా సమస్యలుంటే 1098కి జమాచారమివ్వాలని సూచించారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు వేణుగోపాల్, యేసుదాసు, విజయ, స్వర్ణసుధ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

సర్పవరం జంక్షన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): నిరుపేదల సంక్షేమమే ధ్యేయమని, కార్యకర్తల కుటుంబ సభ్యులకు పార్టీ సభ్యత్వంతో భద్రత కల్పించిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందని టీడీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. బుధవారం వాకలపూడి హర్బారోపేటలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సభ్యత్వంతో రూ.5 లక్షల ప్రమాదబీమా, పిల్లల చదువుకి ఆర్థిక సాయం, నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న దేశంలో ఉన్న ఏకైక పార్టీ టీడీపీ అన్నారు. పాలిక వెంకటేష్‌కు రూ.20వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

'సులువుగా డిజిటల్ వ్యాపార కార్యక్రమాలు'

కార్పొరేషన్(కాకినాడ), నవంబరు 13(ఆంధ్రజ్యోతి): డిపార్టుమెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఏర్పాటైన ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్‌లో ప్రతీ వర్తకుడు చేరి డిజిటల్ వ్యాపార కార్యక్రమాలు సులువుగా నిర్వహించుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కెటి సుధాకర్ సూచించారు. ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్(ఓఎన్‌డీసీ)పై కాకినాడ నగరంలోని మర్చంట్ అసోసియేషన్ సభ్యులు, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులతో బుధవారం మెప్మా ఆధ్వర్యంలో స్మార్ట్ సిటీ కార్యాలయంలో జరిగిన గూగల్ వర్చువల్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఏపీలో స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులు కూడా ఈ డిజిటల్ కామర్స్ ఆన్‌లైన్ నెట్‌వర్క్ ద్వారా మార్కెట్ చేసుకునే వెసులుబాటు ఉందని ఆయన తెలిపారు.

నారా లోకేశ్‌ను కలిసిన సుబ్బరాజు, కొండబాబు



నారా లోకేశ్‌ను సత్కరించిన ఎమ్మెల్యేలు సుబ్బరాజు, కొండబాబు

కాకినాడ సిటీ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌ను బుధవారం అమరావతి సచివాలయంలో ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. తనను ప్రభుత్వ విప్‌గా నియమించడం పట్ల మంత్రి లోకేశ్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. లోకేశ్‌ను ప్రభుత్వ విప్ సుబ్బరాజుతో పాటు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు కలిశారు.

భీమేశ్వరాలయంలో కార్తీక పూజలు



సామర్లకోట భీమేశ్వరాలయంలో విశేష అలంకారంలో స్వామివారు



పాదగయలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సామర్లకోట, నవంబరు13 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాస మహాపర్వదినాల సందర్భంగా సామర్లకోట కుమారరామ భీమేశ్వరాలయంలో బుధవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు సోమేశ్వర శర్మ, చెరుకూరి రాంబాబు, రాజశేఖర్ శర్మ, అం జిబాబు, వెంకన్న వేదమంత్రోచ్ఛారణల మధ్య అభిషేక, పుష్పార్చన పూజలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి అధికసంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించి ప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం జరిగిన లక్షపత్రి పూజలలో కాకినాడకు చెందిన శ్రీనికేతన్ వస్త్రవ్యాపారులు సత్తి సూర్యనారాయణరెడ్డి దంపతులు ఆశీనులయ్యారు. సాయంత్రం మారేడుదళాలతో స్వామి వారికి అర్చనలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ ధ్వజస్తంభం వద్ద జరిగిన ఆకాశదీప పూజల్లో, కార్తీకదీపారాధన సంఘ సభ్యులుచే నిర్వహించిన జ్యోతిర్లింగార్చన పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నిత్యాన్నదాన పథకంలో భాగంగా ఆలయ ఆవరణలో సుమారు 600 మందికి అన్నదానం నిర్వహించారు.

పాదగయలో ప్రత్యేక పూజలు

పిఠాపురం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): దక్షిణకాశీగా విరాజిల్లుతున్న పిఠాపురం పాదగయ క్షేత్రంలో క్షీరాబ్ధి ద్వాదశి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. కార్తీకమాసంలో పౌర్ణమికి ముందుగా వచ్చే ద్వాదశిని క్షీరాబ్ధి లేక చిలుక ద్వాదశిగా వ్యవహరిస్తారు. కార్తీకంలో పవిత్రమైన రోజుల్లో ఇది ఒకటి కావడంతో భక్తులు తెల్లవారుజామునే పాదగయ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి కుక్కుటేశ్వరస్వామి, దత్తాత్రేయస్వామి, రాజరాజేశ్వరీ దేవి, పురుహూతికాఅమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. కుక్కుటేశునికి అభిషేకాలు, అమ్మవార్లకు కుంకుమపూజలు నిర్వహించారు. ఉపవాసం ఉన్న భక్తులు ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలగించారు. ఏర్పాట్లును ఆలయ ఈవో కాట్నం జగన్మోహన శ్రీనివాస్ పర్యవేక్షించారు.

అటవీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన నాయకులు



సుజయ కృష్ణరంగారావును సత్కరిస్తున్న కూటమి నాయకులు

సర్పవరం జంక్షన్/పిఠాపురం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన సుజయ కృష్ణ రంగారావును బుధవారం మంగళగిరిలో అరణ్యభవన్‌లో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ, కూటమి నాయకులు సానా సతీష్, బొడ్డు వెంకటరమణ చౌదరిలు మర్యాద పూర్వకంగా కలుసుకుని పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

వేలం ప్రకటన
శ్రీబాలా త్రిపుర సుందరి సమేత శ్రీరామలింగేశ్వరస్వామి వారి దేవస్థానం,
దేవాదాయ ధర్మదాయశాఖ, సూర్యారావుపేట, కాకినాడ
L.R.No. 31/2024, తేది:13-11-2024
కాకినాడ పట్టణములో వేంచేసియున్న శ్రీబాలా త్రిపుర సుందరి అమ్మవారికి భక్తులచే సమర్పింపబడిన అన్నిరకముల చీరలను 22-11-2024వ తేది నుండి ప్రతీ శుక్రవారం సాయంత్రం 5గం॥లకు శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి దేవస్థానం సూర్యారావుపేట కాకినాడ నందు వేలం ద్వారా చీరలు విక్రయించబడునని తెలియజేయుచున్నాము.
"అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లే"
కాకినాడ 13.11.2024
ఇట్లు: కార్యనిర్వహణాధికారి

శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్లుగా బాలాజీ, మంగరాజు

కాకినాడ సిటీ, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్లుగా నగరానికి చెందిన మాజీ కార్పొరేటర్ వొమ్మి బాలాజీ, టీడీపీ నాయకుడు మట్టా మంగరాజు నియమితులయ్యారు. రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కాకినాడ నగరం నుంచి టీడీపీ నాయకుడు పంతాడి రాజు నియమితులయ్యారు. రాష్ట్ర రజక కార్పొరేషన్ మెంబర్‌గా కాకినాడకు చెందిన టీడీపీ నాయకుడు అల్లం వెంకట ధనమెంతరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయా కార్పొరేషన్‌ల డైరెక్టర్లను, మెంబర్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తమను డైరెక్టర్లుగా నియమించడంపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బర్ల

పిఠాపురం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పిఠాపురం మండలం పి.తిమ్మాపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు బర్ల అప్పారావు నియమితులయ్యారు. తనకు అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేస్తూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని అప్పారావు తెలిపారు. తనకు పదవి ఇచ్చిన పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ, సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

ఏపీ స్కూల్ టీచర్స్ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా వెంకటేశ్వరరావు

సర్పవరం జంక్షన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఏపీ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కాకినాడ రూరల్ వాకలపూడికి చెందిన నక్కా వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. మంగళవారం అమరావతిలో జరిగిన రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో తను అధ్యక్షుడిగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెంకటేశ్వరరావు తెలిపారు.

'ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలి'

తాళ్లరేవు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఆవాస ప్రాంతాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని నాక్గా సీఈవో డైహన్ కాంగ్లాన్ అన్నారు. బుధవారం కోరింగ అభయారణ్యంలో సీబీఈటీ, రేంజర్ ఆఫీసర్ వరప్రసాదరావు ఆధ్వర్యంలో నాక్గా బృందం క్లీన్ అండ్ గ్రీన్ స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మడఅడవుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వాటరు బాటిల్స్, కవర్లు, పేకింగ్స్ కవర్లను సేకరించి సంచులో నింపారు. ఎఫ్ఎస్‌వో వీరభద్రరావు, ఎఫ్‌బీవోలు మహేష్, గోపీనాగేంద్రకుమార్, సుభాని, సంధ్యారాణి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

జీవశాస్త్ర స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

కాకినాడ రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర జీవశాస్త్ర ఉపాధ్యాయుల ఫోరమ్ రూపొందించిన 10వ తరగతి జీవశాస్త్ర స్టడీమెటీరియల్ పుస్తకాన్ని బుధవారం డీఈవో పి.రమేష్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెద్దాపురం డీవైఈవో ప్రభాకరశర్మ, జిల్లా సైన్స్ అధికారి ఎమ్.శ్రీనివాస్ వినీల్, రాష్ట్రజీవశాస్త్ర ఉపాధ్యాయుల ఫోరమ్ అధ్యక్షుడు, కాజులూరు ఎంఈవో డి.డేవిడ్, సూర్యభాస్కర్ ఉన్నారు.

'సమస్యలు పరిష్కరించాలి'

పిఠాపురం రూరల్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 104 ఉద్యోగులు పిఠాపురం మండలం నరసింగపురంలో బుధవారం అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. 13 రోజులుగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా తమ ఆందోళనపై ప్రభుత్వం స్పందించడం లేదని 104 ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేట్ల రాంబాబు తెలిపారు. 104 సేవలను ప్రవేటు ద్వారా కాకుండా ప్రభుత్వం నిర్వహించాలని ఆయన కోరారు.



SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవెల్ 2),భవనం సంఖ్య 02,బీరం క్యూ పార్క్,జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710
గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు
ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలంపాటను మేము వేలం వేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యల ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.
AUCTION DATE 21.11.2024,SHRIRAM FINANCE LTD,D NO 20-1-10/8, SUPER BAZAR COMPLEX,SUBHASH STREET, KAKINADA-533001.

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
KKNDAPJ2405170001	RAMESH JAGATANI	KKNDAPJ2405230002	RAMESH JAGATANI

వేలం సమయం: 11.00 AM, మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ డి.రఘు రామరాజు ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.
తేది: 12.11.2024
స్థలం: రాజమండ్రి
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సీతారాముల తెప్పోత్సవంలో వివాదం

చేబ్రోలులో తీవ్ర ఉద్రిక్తత





చేబ్రోలులోని సీతారామస్వామి దేవస్థానం ప్రధాన ద్వారం తలుపులు వేసిన దృశ్యం

గొల్లప్రోలు రూరల్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు మండలం చేబ్రోలులో సీతారాముల తెప్పోత్సవం సందర్భంగా బుధవారం రాత్రి తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. తెప్పోత్సవానికి గ్రామంలోని సీతారామస్వామి దేవస్థానం నుంచి స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను తీసుకువెళ్లేందుకు గంట కొట్టే విషయంలో ఇరువర్గాల మధ్య వివాదం ఏర్పడింది. వంశపారంపర్యంగా వస్తున్న అనవాయితీ ప్రకారం తామే గంట కొడతామని ఒకవర్గం చెప్పగా, తాము అధికారంలో ఉన్నామని తామే గంట కొడతామని మరో వర్గం పట్టుబట్టారు. తాము అధికార పార్టీకి చెందిన వారమేనని ముందు వర్గం వారు చెప్పడంతో ఇరువర్గాల మధ్య వాగ్వివాదం జరిగింది. రెండవ వర్గానికి పోలీసులు గంట ఇవ్వడంతో వారు గంట కొట్టి ఉత్సవమూర్తులను తీసుకువచ్చేందుకు వెళ్లారు. దీనిపై ఆగ్రహించిన మరోవర్గానికి చెందిన వారు ఆలయ ప్రధాన ద్వారానికి తలుపులు మూసివేసి తాళాలు వేశారు. వివాదం తీవ్రరూపం దాల్చి ఉద్రిక్తతలకు దారి తీయడంతో పోలీసులు భారీగా మోహరించారు. చివరికి పోలీసులు దగ్గరుండి తాళాలు బద్దలు కొట్టించి ఉత్సవమూర్తులను తెప్పోత్సవానికి తీసుకువెళ్లారు. చేబ్రోలులోని కోటలంక చెరువులో సీతారాముల తెప్పోత్సవం వైభవంగా జరిగింది. హంస వాహనంపై స్వామి, అమ్మవార్లు విహరించారు.


'రహదారి భద్రతా నిబంధనలు పాటించాలి'

కాకినాడ క్రైం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణలో భాగస్వామ్యం కావాలని కాకినాడ ట్రాఫిక్-1, 2 సీఐలు రమేష్, డి. రామారావు కోరారు. బుధవారం జగన్నాథపురం ఎంఎస్ఎన్ డిగ్రీ కాలేజీ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, రెగ్యులేషన్, హెల్మెట్ వాడకం, సైబర్ క్రైం, డిజిటల్ అరెస్ట్‌లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ట్రిపుల్ రైడింగ్ నిషేధమన్నారు. మైనర్లు డ్రైవింగ్ చేయరాదని, బైక్ స్టంట్స్ జోలికి వెళ్లి ప్రమాదాల బారిన పడరాదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు, ఎంవీఐ చట్టాలపై అవగాహన కల్పించారు.




















'ఆదిత్య'లో చండీయాగం

గండేపల్లి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్శిటీ ఆవరణలో శ్రీసహస్ర చండీ యాగంలో రెండోరోజు బుధవారం శ్రీసాయి కోటి నామ లిఖిత మహాయజ్ఞ స్థూపం ఏర్పాటు చేశారు. విద్యార్థులంతా రాసిన సాయి కోటి రచన పుస్తకాలు స్థూపంలో ఉంచారు. ఆదిత్య యాజమాన్య కుటుంబ సభ్యులు డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి దంపతులు, డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • దేవీపట్నం • రాజవొమ్మంగి • అడ్డతీగల • గంగవరం • వై రామవరం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక



గిట్టుబాటు ధర లేక ఆందోళన చెందుతున్న రైతులు

ధాన్యం గిట్టుబాటు ధర లేక రైతుల ఆందోళన

దేవీపట్నం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సీజన్‌లో ఇందుకూరుపేట పరిసర ప్రాంతాల్లో రైతులు విరివిగా వరిసాగు చేపట్టారు. ధాన్యం చేతికొచ్చేసరికి అటు కొనుగోళ్లు లేక బయట మార్కెట్‌లో గిట్టుబాటు ధరలేక రైతులు విలవిల్లాడుతున్నారు. గత సంవత్సరం ధాన్యం క్వింటాల్ రూ.1650, సన్నరకం 75 కిలోలు రూ.2వేలు ఉండగా ఈ సంవత్సరం మామూలు రకం రూ.1450, సన్నరకం రూ.1700 దళారులు ప్రకటించి రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారని ఇందుకూరుపేటకు చెందిన తంతపురెడ్డి వీర్రాఘవులు, పాతాల సూరిబాబు, మట్టా వీరబాబు, కేతమళ్ల దొరబాబు, కొత్తపల్లి జయరావు, తంతపురెడ్డి నాని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఇంత వరకు పంటలకు గిట్టుబాటు ధర ప్రకటించలేదని రైతులు ఆరోపిస్తున్నారు. సుమారు 1500 క్వింటాళ్ల ధాన్యం కళ్లాలపై ఉండగా వాతావరణంలో వస్తున్న మార్పులతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే స్పందించాలని రైతులు కోరుతున్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

రాజవొమ్మంగి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసిన ఘటనపై రెవెన్యూ అధికారులు కేసు నమోదు చేశారు. ఇంటి వద్ద పండూరి వెంకటరమణ పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచారనే సమాచారంతో ఆర్‌ఐ చెల్లాయమ్మ, వీఆర్వో సూర్యకాంతం బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అతని ఇంటి వద్ద 450 కిలోల బియ్యం అక్రమంగా నిల్వ ఉండటాన్ని గుర్తించి కేసు నమోదు చేసినట్టు తహశీల్దార్ అల్లు సత్యనారాయణ తెలిపారు.



పట్టుకున్న బియ్యం వద్ద రెవెన్యూ సిబ్బంది

కార్పొరేషన్ డైరెక్టర్లుగా పలువురి నియామకం

తుని రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కార్పొరేషన్ డైరెక్టర్ల జాబితాలో తునికి చెందన ఇద్దరు టీడీపీ సీనియర్ నాయకులకు చోటు దక్కింది. రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్‌గా మల్ల గణేష్ కుమార్‌ను, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కొరుప్రోలు నూకరాజును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. వారికి కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

రౌతులపూడి: మండలంలోని సీనియర్ టీడీపీ నేత పైల సాంబశివరావు రాష్ట్ర వెలమ బోర్డు డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ పదవికి ఎంపిక చేసిన సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే సత్యప్రభకు కృతజ్ఞతలు తెలిపారు.

తొండంగి: రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా శృంగవృక్షం మాజీ సర్పంచ్ కొరప్రోలు నూకరాజు (చిన్నా)నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తనకు పదవి రావడానికి కారణమైన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే దివ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

'ప్రభుత్వ ధరకు నాలుగు రెట్లు చెల్లించాలి'

తొండంగి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): అన్నవరం రైల్వేస్టేషన్ నుంచి కోన ప్రాంతం వరకూ నూతనంగా నిర్మించనున్న రైల్వేలైన్ కోసం సేకరించే భూములకు ప్రభుత్వ ధరకు 4 రెట్లు ధర ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి రైతులతో సమావేశం నిర్వహించారు. రైల్వే లైన్ నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులకు రూ.27 లక్షల వరకూ పరిహారం వస్తుందని ఆర్డీవో తెలిపారు. భూముల మార్కెట్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, ప్రభుత్వ ధరకు 4 రెట్లు చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. నేషనల్ హైవే, సాగర మాల ప్రాజెక్టుల్లో రైతులకు చెల్లించిన పరిహారాన్ని పరిగణనలోకి తీసుకొని తమకు న్యాయం చేకూర్చాలన్నారు. రైతుల డిమాండ్‌ను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులందరికి సరైన న్యాయం జరిగే విధంగా చూస్తానని ఆమె తెలిపారు. వాస్తవంగా ఉన్న రైతుల వివరాలను ఎంజాయిమెంట్ సర్వే జరిపి నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో తహశీల్దార్ మురార్జీ, ఆర్ఐ రాజారావు పాల్గొన్నారు.

లింగంపర్తిలో జ్యోతిర్లింగాల ప్రతిష్ఠ

ఏలేశ్వరం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లింగంపర్తి గ్రామంలో జ్యోతిర్లింగాలు ప్రతిష్ఠించారు. కార్తీక మాసం పురస్కరించుకుని బుధవారం శ్రీలలిత మాతృశ్రీ సంఘం, వివేకానందా సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీపార్వతీ భోగేశరస్వామి ఆలయ ప్రాంగణంలో పురోహితులు నాగ సిద్ధాంతి ప్రత్యేక అభిషేకాలు,పూజలు చేసి జ్యోతిర్లింగాలు ప్రతిష్ఠించారు. అధికంగా భక్తులు పాల్గొన్నారు.

మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ వాయిదా

తొండంగి,నవంబరు13(ఆంధ్రజ్యోతి) ఈ నెల 14 జరగ వలసిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ వాయిదా పడింది. ఈ సమాచారం అన్ని మండల విద్యాశాఖ కార్యాలయాలకు అందింది.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

టీడీపీ శ్రేణుల సంబరాలు

తుని ఎమ్మెల్యే యనమల దివ్యను ప్రభుత్వ విప్‌గా నియమించడంపై హర్షం



తొండంగిలో యనమల రాజేష్ స్వగృహంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

తుని రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): తుని ఎమ్మెల్యే యనమల దివ్యను రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్‌బాబు ఆధ్వర్యంలో తేటగుంట టీడీపీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. యువ నేత యనమల రాజేష్, కొయ్యా శ్రీనుబాబు, ఇనుగంటి సత్యనారాయణ, మోతుకూరి వెంకటేష్, చింతమనీడి నాగ సోమరాజు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కుసుమంచి శోభారాణి, గాడి రాజబాబు, దంతులూరి శ్రీనివాస రాజు, రామచంద్ర రాజు, కొయ్యా కేశవ్, అంగంరెడ్డి రమేష్, వెలగా వెంకట కృష్ణారావు, పోలిశెట్టి రామలింగేశ్వరరావు, అప్పన రమేష్, జి.రామునాయుడు ఉన్నారు.

కోటనందూరు: మండలంలోని కెఏమల్లవరం గ్రామంలో టీడీపీ మండలాధ్యక్షుడు గాడి రాజుబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణసంచా కాల్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డిచిరీంజీవిరాజు, పెంటకోటభాస్కరసత్యనారాయణ, అంకంరెడ్డి రమేష్, షేక్‌నవాబ్‌జానీ, వెలగా వెంకట కృష్ణారావు, చింతకాయల రవికుమార్, పోతల సూరిబాబు, లగుడు సపత్యనారాయణమూర్తి, శివాలయం చైర్మెన్ గొంప ఉమా గంగునాయుడు, అంకంరెడ్డి బుల్లిబాబు, భైలపూడి శ్రీరామమూర్తి, వాసం నాగేశ్వరరావు, యర్ర చినసత్యనారాయణ, గొర్లి రాజు పాల్గొన్నారు.

తొండంగి: టీడీపీ సీనియర్ నేత యనమల రాజేష్ స్వగృహంలో కేక్ కట్ చేశారు. టీడీపీ బీసీ సెల్ మండలాధ్యక్షుడు కొయ్యా రామకేశవ, తొండంగి మాజీ సర్పంచ్ నేమాల కృష్ణ, సర్పంచ్ సోమాల ప్రసాద్, పక్కుర్తి నూకరాజు పాల్గొన్నారు. అలాగే బెండపూడిలో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ సాధనాల నూకరాజు ఆధ్వర్యంలో, ఏవినగరం గ్రామంలో యనమల నాగేశ్వర్రావు ఆధ్వర్యంలో కేక్‌లు కట్ చేసి కార్యకర్తలకు పంచారు.

అసెంబ్లీ దృష్టికి గిరిజనుల సమస్యలు



అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యప్రభ

ప్రత్తిపాడు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు నియోజకవర్గంలోని సబ్‌ప్లాన్ ఏజెన్సీ గిరిజనుల సమస్యలను తొలిసారిగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా బుధవారం అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు, రైతాంగ సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధి వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతిపత్రం కూడా అందజేశారు. నియోజకవర్గంలోని 54కి పైగా గిరిజన గ్రామాలు గిరిజనులు మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అసెంబ్లీ దృష్టికి తెచ్చారు. నియోజకవర్గంలో 14 పంచాయతీల పరిధిలో ఉన్న 54 గ్రామాల్లో గిరిజనులు నివసిస్తున్నారని వారంతా దారిద్ర రేఖకు దిగువన జీవిస్తున్నారని వారికి రక్షిత మంచినీరు,రహదారులు, విద్యుత్, వీధి దీపాలు వంటివి అందుబాటులో లేవని ఈ మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే అసెంబ్లీ దృష్టికి తెచ్చారు.

టీడీపీ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



సమావేశంలో మాట్లాడుతున్న నెహ్రూ

జగ్గంపేట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): స్థానిక రావులమ్మ నగర్‌లోని టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ నాయకులతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ నియోజకవర్గంలో టీడీపీ సభ్యత్వ నమోదులో వెనుకబడ్డామని నియోజకవర్గవ్యాప్తంగా 60వేలు సభ్యత్వ నమోదు చేయడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని, పార్టీ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని కోరారు. కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ విజయానికి కృషి చేయాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్తీక వన సమారాధన

కిర్లంపూడి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని రామచంద్రపురంలో జగ్గంపేట జనసేన ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో బుధవారం కార్తీక వనసమారాధన భోజనాలు ఏర్పాటు చేశారు. రమేష్ పొలంలో ఉసిరి చెట్టు దగ్గర అయ్యప్ప, శివస్వాములకు, జనసేన నాయకులు, కార్యకర్తలకు భోజనాలు పెట్టారు.

అన్యమత ప్రచారాన్ని అడ్డుకున్న గ్రామస్తులు



అన్యమతస్థులను నిలదీస్తున్న యువత

మోతుగూడెం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): చింతూరు మండలం తులసిపాక గ్రామంలో సుమారు 10 మంది అన్యమతస్తులు చేస్తున్న ప్రచారాన్ని గ్రామస్థులు అడ్డుకున్నారు. అక్కడున్న కొండరెడ్ల దగ్గరకు వెళ్లి అన్యమత ప్రచారాన్ని చేస్తున్న తరుణంలో తులసిపాక గ్రామ యువత వాళ్ళ ప్రచార వాహనాన్ని ఆపి ప్రశ్నించారు. వేరే మతం వాళ్లు మన గ్రామంలో ప్రచారం చేస్తే ఉపేక్షించేది లేదని అక్కడున్న యువత హెచ్చరించారు.

సత్యజ్యోతి ఊరేగింపు

అన్నవరం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రత్నగిరివాసుడైన సత్యదేవుడి దీక్షను ధరించిన దీక్షాపరులతో సత్యజ్యోతి ఊరేగింపు జరిగింది. కొండదిగువన సాక్షిగణపతి ఆలయంలో ఏర్పాటు చేసిన సత్యజ్యోతిని సత్యదేవుడి ప్రచారరథం ద్వారా గ్రామంలో గ్రామోత్సవం చేపట్టి కొండపై కళామందిరం వద్ద భక్తుల సందర్శనార్థం ఉంచారు. సత్యదీక్షల విరమణ రోజు వరకు ఇది నిరంతరం వెలుగుతూ ఉంటుంది.



అమ్మవారి గుడి వద్ద అన్నప్రసాదం స్వీకరిస్తున్న భవానీ భక్తులు

ఘనంగా కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠ

వై.రామవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): వై.రామవరం రజకుల వీధిలోనున్న కనకదుర్గమ్మగుడిలో బుధవారం అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. వేద పండితులతో శాస్త్రోక్తంగా అమ్మవారి విగ్రహానికి పూజలు జరిపారు. గుడి కమిటీ నిర్వాహకులు, భక్తులు పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భవానీ, అయ్యప్ప భక్తులు, స్థానికులకు అన్నప్రసాదాలు అందించారు.



రైతులకు చేపపిల్లలు పంపిణీ చేస్తున్న ఐటీడీఏ పీవో

గిరిజన రైతులకు చేపపిల్లల పంపిణీ

రంపచోడవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): గిరిజన రైతులు వ్యవసాయంతో పాటు చేపల పెంపకాన్ని చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం పేర్కొన్నారు. బుధవారం ఆయన పందిరి మామిడి కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు ఉచితంగా చేపపిల్లల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులకు 50 వేల చేపపిల్లలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కె.వీరాంజనేయులు, కె.రాజేంద్రప్రసాద్, పలువురు రైతులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల అందజేత

రౌతులపూడి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): టీడీపీ యువ నేత ఇంటశెట్టి అశోక్‌మూర్తి పేదలకు దుప్పట్లు అందజేసారు. జన్మదినాన్ని పురష్కరించుకుని గ్రామంలో దుప్పట్లు అందజేసి శివాలయం వద్ద అన్నదానం నిర్వహించారు. కార్యకర్తలు పాల్గొన్నారు.

Anand CINEMAS (4 SCREENS) Experience it in 4K Dolby Atmos BHANUGUDI JUNCTION KAKINADA
DEVI CINEMAS (4 SCREENS) Experience it in 4K Dolby Atmos CINEMA ROAD KAKINADA
BOOK ONLINE TICKETS Paytm
NOW SHOWING
APPUDO IPPUDO EPPUDO 11-20AM, 6-20PM
AMARAN : 2-20PM, 9-30PM
MATKA (U/A) (TEL) 11-20AM, 2-30PM, 6-40PM, 10-00PM
AMARAN : 11-15AM, 6-15PM
KA 2024 : 2-40PM, 10-00 PM
KANGUVA (U/A) (3D) (TEL) 11-30AM, 2-45PM, 6-30PM, 9-45PM
KANGUVA (U/A) (3D) (TEL) 11-15AM, 2-30PM, 6-15PM, 9-30PM
MATKA (TEL) (U/A) 11-30AM, 2-45PM, 6-30PM, 9-40PM
AMARAN (TEL) 11-40AM, 2-45PM, 6-20PM, 9-45PM

SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండీ,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్ 2)భవనం సంఖ్య 02,టెరం క్యూ పార్క్,జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710
గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు
AUCTION DATE 21.11.2024,SHRIRAM FINANCE LTD,D NO 20-1-10/8, SUPER BAZAR COMPLEX,SUBHASH STREET, KAKINADA-533001.

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
KKNDAPJ2405170001	RAMESH JAGATANI	KKNDAPJ2405230002	RAMESH JAGATANI

వేలం సమయం: 11.00 AM
తేది: 12.11.2024
స్థలం: రాజమండ్రి
అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మాఅక్షరం మీఆయుధం అనే నినాదంతో దినదినాభివృద్ధి చెందుతూ 22వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ఆంధ్రజ్యోతి పత్రికా యాజమాన్యానికి మరియు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేస్తూ...
AL-SAMI Agro products Pvt. Ltd.
MD. ABDULLA Managing Director

Happy Children's Day
Dr. పి. ఎన్.రాజు M.B.B.S, DCH., Dr. వై దీప్తి M.B.B.S, DGO.,
అన్నపూర్ణ తల్లిపిల్లల ఆసుపత్రి
ఉప్పాడ బస్‌స్టాండ్ సెంటర్, పిఠాపురం

Happy Children's Day
ADMISSIONS 2024-2025
HAPPY KIDZ PLAYGROUP, LOWER & UPPER KINDERGARTEN
ENROLL NOW
St. Anthony's Group of Schools (Recognized by Govt of Andhra Pradesh)
Beside Anand Theatre, Perrajupeta Bhanugudi Jn., KAKINADA

Happy Children's Day
విద్యార్థిని, విద్యార్థులు అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు
V.V.S. విద్యా సంస్థలు
(L.K.G. to PG & D.Ed & B.Ed Courses)
U. Kothapalli, Cell: 99891 44223

బాలల దినోత్సవ శుభాకాంక్షలు
విద్యార్థిని, విద్యార్థులు అందరికీ చిల్డ్రన్స్ 'డే' శుభాకాంక్షలు
హుస్సేన్‌షా, MBA, కరస్పాండెంట్
డా॥ ఉమర్ అలీషా పబ్లిక్ స్కూల్ (E.M)
(LKG to 10 th Class)
పిఠాపురం, 08869-255386, 98486 14805

Happy Children's Day
విద్యార్థిని, విద్యార్థులు అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు
St. Marks School
Turangi, Kakinada
Cell:90009 40833, 91214 39306

Happy Children's Day
విద్యార్థిని, విద్యార్థులు అందరికీ చిల్డ్రన్స్ 'డే' శుభాకాంక్షలు
మోహన్ విద్యాసంస్థలు
ఈశ్వరనగర్, 3rd APSP Camp ప్రక్కన కాకినాడ, సెల్: 9000250800

Happy Children's Day
HARVEST The Concept School
LKG to X CLASS
Pithapuram- Cell:9866853885

Happy Children's Day
Suresh School's
DAKSHA IIT-JEE, NEET ACADEMY
Near Highway Bridge
Opp Kusuma Satya Function Hall, Turangi, Kakinada,
Cell: 99854 61666, 99856 41444

Happy Children's Day
Monday to Saturday: School days
Sunday: Missing-school day
Subha Niketan
Where learning is child's play
Sarpavaram Road, Kakinada
0884-234 9688
info@subhaniketan.com
www.subhaniketan.com